


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 100 | కర్నూలు | గురువారం 21-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



## రాయలసీమలో తొలి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్

**11 నెలల రికార్డు టైమ్‌లో పూర్తి చేసిన ఎస్ఏఇఎల్**
**త్వరగా పూర్తి చేయడంపై చంద్రబాబు ఎక్స్ వేదికగా ప్రశంసలు**



అమరావతి,మే20(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా ఏపీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024' కింద తొలి భారీ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి అయ్యింది. రాయలసీమలో ఎస్ఎఇఎల్ సంస్థ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. రికార్డు స్థాయిలో కేవలం 11 నెలల్లోనే నిర్మాణం పూర్తి చేసుకుని.. ఈ నెల 22న ప్రారంభం కానుంది. కాగా, ఈ ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మక విజయంగా నిలిచింది. ఈ ప్రాజెక్టుపై స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని సీఎం చంద్రబాబు అన్నారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడితో నిర్మించి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు రాష్ట్రంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, ప్రభుత్వ వేగవంతమైన నిర్ణయ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ స్వచ్ఛ ఇంధన రాజధానిగా నిలబెట్టడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు నిర్మాణం పూర్తి కావడంపై మంత్రి లోకేశ్ స్పందించారు. రూ.3 వేల కోట్ల పెట్టుబడి, 600 మెగావాట్ల సామర్థ్యంతో రికార్డు స్థాయిలో ప్రాజెక్టు నిర్మించినట్లు మంత్రి తెలిపారు. కేవలం 11 నెలల్లో పూర్తి చేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టు మే 22న రాయలసీమలో ప్రారంభం కానుందన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌లో మేము కేవలం ప్రాజెక్టులకు శంకుస్థాపనలు మాత్రమే చేయము, రికార్డులనూ బద్దలు కొడతాం' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కాగా, రాయలసీమలో ఏర్పాటు చేసిన ఈ మెగా సోలార్ ప్రాజెక్టుతో భారీ స్థాయిలో గ్రీన్ పవర్ ఉత్పత్తి జరగనుంది. దీంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి..

### సీఎం చంద్రబాబు, లోకేశ్ నివాళులు





అమరావతి, మే 20(శ్రీచక్ర) : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ నివాళులర్పించారు. ప్రజల కోసమే జీవించిన మహనీయుడు టంగుటూరి అని కొనియాడారు. ఆయన.. ధైర్యసాహసాలకు, ప్రజాసేవకు, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని సోషల్ మీడియా ఎక్స్‌లో చంద్రబాబు, లోకేశ్ పోస్ట్ చేశారు.

**చంద్రబాబు ట్వీట్..**

'తెలుగువారి ధైర్యసాహసాలకు, ఆత్మగౌరవానికి ప్రతీక టంగుటూరి ప్రకాశం పంతులు. అచంచల దేశభక్తి, నిజాయితీ, నిబద్ధతలతో ప్రజల కోసమే జీవించిన మహనీయుడు ఆయన. ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఆ మహోన్నత నాయకుడి సేవలను స్మరించుకుందాం' అంటూ సీఎం పోస్ట్ చేశారు.

**టంగుటూరి సేవలు మరువలేనివి: లోకేశ్**

'ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నా ప్రగాఢ నివాళులు అర్పిస్తున్నాను. తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన వ్యక్తి ప్రకాశం పంతులు. ఆయన.. ధైర్యసాహసాలకు, ప్రజాసేవకు, దేశభక్తికి ప్రతీకగా నిలిచారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు ఆయన చేసిన సేవలు మరువలేనివి. టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శాలను సాకారం చేయడానికి మనమందరం పునరంకితం అవుదాం' అంటూ లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## నిర్మలా సీతారామన్‌తో భేటీ..

### తెలంగాణకు అదనపు ఆర్థిక సాయం కోరిన భట్టి



న్యూఢిల్లీ, మే 20(శ్రీచక్ర) : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం ముగిసింది. రాష్ట్ర అభివృద్ధి, విద్యా మౌలిక వసతులు, మూలధన వ్యయాలకు సంబంధించిన కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఏఎస్‌సీఐ కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న భారీ పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ఆర్థిక మంత్రికి భట్టి వివరించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్(జఎఎఖీూ) సహా విద్యా రంగంలో చేపడుతున్న భారీ పెట్టుబడులకు సంబంధించి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్(ఆఇం) ఆమోదించిన విదేశీ ద్రవ్య సహకార(ఇంఖ) ప్రాజెక్టులకు ఎఫ్ఆర్‌బీఎమ్(ఈఖీఃఓ) పరిమితుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

## మోదీ, అమిత్‌షాపై మళ్లీ రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలు.. మండిపడిన బీజేపీ

రాయబరేలి:మే 20(శ్రీచక్ర) లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మళ్లీ తన వ్యాఖ్యలతో రాజకీయ వేడి రగిల్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వారిని 'ద్రోహులు'గా పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.వి ప్రధానమంత్రి, హోం మంత్రి ద్రోహులు. బీజేపీ–ఆర్ఎస్ఎస్ వ్యక్తులు మీ ముందుకు ఎప్పుడు వచ్చినా బహిరంగంగానే ఈ మాట చెప్పండి. మోదీ, అమిత్‌షా, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ద్రోహులు. అంతాకలిసి దేశాన్ని అమ్మేసేందుకు పనిచేస్తున్నారు. రాజ్యాంగం, వీర పాసీ, గాంధీ, అంబేడ్కర్‌పై బీజేపీ–ఆర్ఎస్ఎస్ దాడి చేస్తున్నాయి' అని రాహుల్ విమర్శించారు.పెట్రోల్, డీజిల్ సహా నిత్యావసర వస్తువుల ధరలు అడ్డూఅదుపూ లేకుండా పెరిగిపోతున్నాయని, సామాన్య కుటుంబాలపై పెనుభారం పడుతోందని రాహుల్ అన్నారు. 'దేశ ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారు. ప్రజల బాధలేవీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దేశంలో ఆర్థిక తుపాన్ ముంచుకొస్తోంది. రాబోయే మూడు నాలుగు నెలల్లో గతంలో ఎన్నడూ చూడనంత స్థాయిలో ద్రవ్యోల్బణం ఉండబోతోంది. గ్యాస్, ధాన్యం, ఆయిల్ ధరలు రాబోయే రోజుల్లో ఎంత పెరగబోతున్నాయో మీరే చూడండి' అని రాహుల్ అన్నారు. ఇలాంటి సమయంలో ఉత్తుత్తి నినాదాలు దేశాన్ని కానీ, రాజ్యాంగాన్ని కానీ పరిరక్షించలేవన్నారు. ఆర్థిక వ్యవస్థను పారిశ్రామిక వేత్తలు, అమెరికాకు మోదీ అప్పగించేశారని, ఇప్పుడు మాత్రం ప్రజలను విదేశాలకు వెళ్లొద్దని, బంగారం కొనవద్దని సలహాలిస్తున్నారని విమర్శించారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలను బీజేపీ వెంటనే తిప్పికొట్టింది. యావద్దేశాన్ని అవమానించేలా రాహుల్ వ్యాఖ్యలున్నాయని తప్పుపట్టింది.



## దేశానికే ఆదర్శంగా ఏపీ విద్యా వ్యవస్థ: మంత్రి లోకేశ్



అమరావతి, మే 20(శ్రీచక్ర) : దేశానికే ఆదర్శంగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. సచివాలయంలో డీఈవోలు, ఏపీసీలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్‌పై అధికారులు దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాల పిల్లలను సొంతబిడ్డల్లా భావించి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ స్కూళ్లలో కనీస మౌలిక సదుపాయాల కోసం స్టార్ రేటింగ్ రావాలని మంత్రి నారా లోకేశ్ మార్గనిర్దేశం చేశారు.

## పర్యాటక రంగానికి ప్రోత్సాహం

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్



అమరావతి,మే20(శ్రీచక్ర) : ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు విదేశీ ప్రయాణాలు తగ్గించి.. దేశీయ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఇంధన పొదుపుతో పాటు విదేశీ ప్రయాణాలు తగ్గించాలని ప్రధాని కోరారని పేర్కొన్నారు. బుధవారం ఏపీ సచివాలయంలో మంత్రి కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. టూరిజం విషయంలో బయటదేశాలకు వేళ్లేవారు ఎక్కువని.. మన దేశానికి వచ్చేవారు తక్కువని చెప్పుకొచ్చారు. దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చుయిపోతుందని అన్నారు. దీంతో హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే క్యాంపెయిన్‌ను చేయాలని తాము నిర్ణయించామని తెలిపారు. ఏడాది పాటు ఈ నినాదంతో పనిచేయాలని నిర్ణయించామని.. ఈ విషయంపై టూరిజం స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మనకు డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం తిరుపతి వంటి పర్యాటక ప్రాంతాలపై చాలామంది ఆసక్తి కనపరుస్తారని వెల్లడించారు. గ్రాండ్ క్యానియన్, అరకు లాంటివి ఉన్నా మన వద్ద అనుకున్నంతగా పర్యాటకులను ఆకర్షించలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. మహారాష్ట్ర తర్వాత ఏపీలోని వారే బయట దేశాల్లో ఉన్నారని.. అలాంటి వారిని ఇక్కడకు రావాలని కోరామని అన్నారు. స్టేక్ హోల్డర్స్ అందరూ తమకు కో ఆపరేట్ చేస్తామన్నారని తెలిపారు. టూర్ ఆపరేటర్‌లు సర్క్యూట్‌లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని అన్నారు. బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్ చేయడంతో ఏపీ, కేంద్రం, సీఎస్ఆర్ సహకారం తీసుకోవాలని నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. శ్రీ డేస్ ఇన్ తిరుపతి వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. ఈ క్యాంపెయిన్‌కు ఇన్‌ఫ్లుయెన్సర్‌ల సర్వీసులు వినియోగించుకుంటామని అన్నారు. ఏపీకి ఎయిర్ కనెక్టివిటీ చాలా ఉందని చెప్పుకొచ్చారు. ఏపీకి అన్నిరకాల కనెక్టివిటీలు ఉన్నాయని ప్రస్తావించారు. భద్రతా ప్రమాణాలను టూరిజంలో పెంచడానికి టాప్ ప్రయార్టీ ఇచ్చామని తెలిపారు.
సర్వీసెస్ ఫెసిలిటీస్ ఇచ్చే వారి విషయంలో ఆధునికీకరిస్తున్నామని అన్నారు.

## ప్రవాసుల సంక్షేమానికి ప్రత్యేక కృషి

### తెలంగాణ ఎన్నారై సలహా కమిటీతో మంత్రి కొండపల్లి

అమరావతి,మే20(శ్రీచక్ర) : ప్రవాసాంధ్రుల సంక్షేమం, సమస్యల పరిష్కరానికి ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారంఏపీ ఎన్ఆర్టీ భవన్‌లో మంత్రి కొండపల్లితో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై సలహా కమిటీ సమావేశమైంది. ఏపీలో అమలవుతున్న ఉత్తమ ఎన్నారై పద్ధతులు, సంక్షేమ కార్యక్రమాల అధ్యయనం కోసం ఏపీలో తెలంగాణ కమిటీ పర్యటిస్తోంది. గల్ఫ్ వలసదారులు, విదేశీ కార్మికుల సంక్షేమంపై ఏపీలో అమలవుతున్న పద్ధతులపై తెలంగాణ కమిటీ అధ్యయనం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ప్రవాసాంధ్రులకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అత్యవసర సహాయక చర్యలను తెలంగాణ బృందం పరిశీలించింది. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికుల సమస్యలు, నకిలీ ఏజెంట్లపై ఏపీ పోలీస్ ఎన్నారై సెల్ తీసుకుంటున్న చట్టపరమైన చర్యలపై చర్చించారు. గల్ఫ్ వలసదారుల భద్రత, బీమా సౌకర్యాలు, స్వదేశానికి తిరిగి వచ్చిన వారి కోసం అమలు చేస్తున్న పునరావాస పథకాలపై అధికారులను అడిగి తెలంగాణ సభ్యులు తెలుసుకున్నారు. ఏపీఎన్ఆర్టీ విధానాలపై అక్కడి ప్రభుత్వానికి తెలంగాణ ఎన్నారై సలహా కమిటీ సభ్యులు ఓ నివేదిక ఇవ్వనున్నారు. మంత్రి కొండపల్లితో జరిపిన చర్చల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ బీఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకుల భూపతి రెడ్డి పాల్గొన్నారు.



# సంపాదకీయం

## మారుతోన్న బెంగాల్...

భారత సరిహద్దులో అత్యంత కీలకమైన చికెన్ నెక్ కేంద్రం చేతుల్లోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేసే కీలకమైన 'చికెన్ నెక్' (సిలిగురి కారిడార్) ప్రాంతంపై కేంద్ర ఏజెన్సీల నియంత్రణ పెరిగే ముఖ్యమైన అభివృద్ధి చోటు చేసుకుంది. ఈ ప్రాంతంలోని సుమారు 120 ఎకరాల భూమి, జాతీయ రహదారి మార్గాలను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీ ఎస్ ఎఫ్)కు అప్పగించాలని సువేందు అధికారి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో 22 కి.మీ. పొడవైన ఈ సంవేదనాత్మక ప్రాంతంపై కేంద్రం పట్టు మరింత బలపడనుంది.చికెన్ నెక్ అనేది భౌగోళికంగా చాలా సన్నటి, వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన కారిడార్. ఇది పశ్చిమ బెంగాల్‌ను అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, త్రిపుర వంటి ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాంతం ఈశాన్య భారత అభివృద్ధికి 'జీవనాడి'లాంటిది. బంగ్లాదేశ్ సరిహద్దుతో పొరుగున ఉన్నందున, ఇక్కడ భద్రతా సవాళ్లు ఎక్కువ. సరిహద్దు అతిక్రమణలు, చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, ఇతర అనుచిత కార్యకలాపాలకు ఈ ప్రాంతం లక్ష్యంగా మారే అవకాశం ఉంది. తాజా నిర్ణయం ద్వారా భద్రతా దృక్పథం మార్చాలని అధికారులు భావిస్తున్నారు.స్థానిక అంతరాయాలు తగ్గి, భద్రతా బలగాలకు స్వేచ్ఛగా కదలికలు సాధ్యమవుతాయి. బంగ్లాదేశ్ నుంచి వచ్చే సంభావ్య బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చు. ఈ చర్య దేశ భద్రతా దృక్పథంలో భాగంగా చూడాలి. ఇటీవలి కాలంలో సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారఅరాచకం నుంచి మొదలు పెడితే అన్యాయం వరకు.. అక్రమం నుంచి మొదలుపెడితే దుర్మార్గం వరకు.. దౌర్జన్యం నుంచి మొదలుపెడితే హింస వరకు.. ఇలా ఎన్ని పదాలుంటే అన్ని పదాలు.. వెస్ట్ బెంగాల్లో మమతా పరిపాలనకు సరిపోవు. గుండా రాజ్ దర్జాగా సాగింది. రక్తపాతం అడ్డు లేకుండా నడిచింది. 15 సంవత్సరాలు పాటు వెస్ట్ బెంగాల్ రావణకాష్టం లాగా రగిలిపోయింది.15 సంవత్సరాలుగా అడ్డుకుంటూనే ఉంది.. జాతి ప్రయోజనాలు ఆమెకు అవసరం లేదు. దేశ ప్రయోజనాలు అవసరం లేదు. ఆమెకు కావాల్సింది ఓటు బ్యాంకు రాజకీయాలు. తన అధికారం కోసం.. ఆ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఏకంగా దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టింది. చివరికి 15 సంవత్సరాల పాటు దేశ భద్రతతో ఆడుకుంది. చివరికి పాపం పండి ఓడిపోయింది.15 సంవత్సరాల పరిపాలన కాలంలో వెస్ట్ బెంగాల్లో మమత బెనర్జీ సృష్టించిన అరాచకాలు మామూలువి కావు. చివరికి తన అధికారాన్ని పదిలం చేసుకోవడానికి బంగ్లాదేశ్ మంచి వచ్చిన వారికి ఓటు హక్కు. ఆధార్ కార్డు వంటి సదుపాయాలు కల్పించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఒక మతం వారికి విపరీతమైన ప్రయారిటీ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో బెంగాల్ రాష్ట్రం పూర్తిగా అదుపు తప్పిపోయింది. కేంద్రం పాటు లేకుండా పోయింది. దేశ భద్రతపరంగా అత్యంత సున్నితమైన ఈ రాష్ట్రంలో అక్రమ చొర బాట్లు నిత్యం జరగడం మొదలుపెట్టాయి. చివరికి మమత ఆగడాలు తట్టుకోలేక అక్కడి ప్రజలు ఇటీవల ఎన్నికల్లో బిజెపికి అధికారాన్ని కట్టబెట్టారు. ఫలితంగా అక్కడ విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి.బెంగాల్ రాష్ట్రంలో చికెన్ నెక్ రహదారి అత్యంత ముఖ్యమైనది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాలకు ఇది సరిహద్దుగా ఉంది. ఈ రహదారి పొడవు 122 కిలోమీటర్లు ఉంటుంది. 22 కిలోమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని భద్రతను ఇకపై బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ చూసుకుంటుంది.. ఈ కారిడార్ చుట్టూ బిఎస్ఎఫ్ కంచె నిర్మిస్తుంది. దీనివల్ల సరిహద్దు దేశాల నుంచి చొరబాట్లు రాకుండా ఉంటాయి.. కేవలం చైనా, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మాత్రమే కాకుండా.. మనదేశంలో ఉన్న ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ పెంచడంలో చికెన్ నెక్ రహదారి అత్యంత కీలకం.. ఈ రహదారికి సంబంధించిన 120 ఎకరాలను వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి సుబేందు అధికారి బిఎస్ఎఫ్ కు అప్పగించారు. 15 సంవత్సరాల పాటు ఇలా ఇవ్వకుండా మమతా బెనర్జీ కేంద్రాన్ని ఇబ్బంది పెట్టింది. సుబేందు మాత్రం కేవలం 15 నిమిషాల్లోనే దీనిని బిఎస్ఎఫ్ కు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కారిడార్ పరిధిలో ఉన్న ఏడు ప్రాంతాలలో రోడ్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మిస్తుంది.ఈ ప్రాంతంలో వర్షాలు పడటం వల్ల కొండ చరియలు విరిగిపడేవి. దీంతో ఈశాన్య రాష్ట్రాలకు రాకపోకలు అంతగా ఉండేవి కాదు. ఈ రహదారిని అప్పగించాలని కేంద్రం అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. మమత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. చివరికి ప్రజలకు ఆగ్రహం కలిగి. మమత పరిపాలనకు ఎండ్ కార్డు పడింది. అయితే ఇక్కడే ఆమె అక్రమ పరిపాలనకు సంబంధించిన ఒక్కొక్క అంశాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత బెంగాల్ రాష్ట్రంలో టిఎంసి కార్యాలయాలు మూతపడ్డాయి. మొన్నటిదాకా ఒక వెలుగు వెలిగిన ఆ కార్యాలయాలు ఇప్పుడు అమావాస్య చీకటిని తలపిస్తున్నాయి. ఇటీవల కోల్కతా నగరంలోని బిధాన్ నగర్ పరిధిలోని డివిజన్ కార్యాలయాన్ని తెరిచారు. అందులో కుప్పలుగా ఆధార్ కార్డులు బయటపడ్డాయి.అవన్నీ కూడా పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సి ఉంది. వాటిని అందకుండా టీఎంసీ కార్యకర్తలు తమ వద్ద ఉంచుకున్నారు. ఆ ఆధార్ కార్డులు మొత్తం బిజెపి కార్యకర్తలవి. పశ్చిమ బెంగాల్లో ఎలక్షన్ కమిషన్ సర్ అనే విధానాన్ని అవలంబించింది. భావించారు. ఎన్నికల్లో బిజెపి అధికారం సాధించిన తర్వాత.. తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్పడిన అన్యాయం వెలుగులోకి వచ్చింది. అయితే ఇది కేవలం ఒక వార్డు పరిధిలోనే కాకుండా.. ఇలాంటి పరిస్థితి ఉందని అక్కడి బిజెపి నాయకులు చెబుతున్నారు.ఆధార్ కార్డులను దగ్గర పెట్టుకొని బిజెపి కి ఓట్లు పడకుండా చేసేందుకు టీఎంసీ కార్యకర్తలు రకాలుగా అక్రమాలకు పాల్పడ్డారు.

# మహిళల భద్రతే మనందరి ముఖ్య బాధ్యత,





ఎమ్మిగనూరు,మే, 20( శ్రీ చక్ర):-కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీలో "మీ రక్షణ – మా బాధ్యత" అవగాహన కార్యక్రమాన్ని మహిళల రక్షణ కోసం "శక్తి యాప్" ఉపయోగించుకోవాలని సూచించారు.చట్టాలపై అవగాహన పెరిగితేనే నేరాలు తగ్గుతాయి అన్నారు.మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, మహిళల రక్షణ మరియు సైబర్ నేరాల పై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీలో గుంటెప్ప స్వామి దేవాలయం దగ్గర బుధవారం "మీ రక్షణ – మా బాధ్యత" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. మహిళలకు ఎటువంటి వేధింపులు, సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు.చట్టాలపై అవగాహన పెరిగితేనే నేరాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఫోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, నిర్భయ చట్టం వంటి పలు చట్టాలు మహిళల రక్షణ కోసం అమల్లో ఉన్నాయని తెలిపారు.పని ప్రదేశాల్లో లేదా సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు జరిగినప్పుడు వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న "శక్తి యాప్" వంటి ఆధునిక సాంకేతిక సదుపాయాలను మహిళలు వినియోగించుకోవాలని సూచించారు .అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112,100,181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించు కోవాలన్నారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల భద్రత కు , మహిళల చట్టాల ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. సైబర్ నేరాల పై అప్రమత్తంగాఉ ఉండాలన్నారు .సమస్యలుంటే పోలీసులకు చేరవేయాలన్నారు.బాల్యవి వాహాలు చేయకూడదన్నారు. ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాల్య వివాహాలు లేదా మహిళలపై వేధింపులు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ కె. గంగి రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు,ఎమ్మిగనూరు రూరల్ సీఐ చిరంజీవి, బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ నరసింహులు,టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ మహేష్ ,ఎస్సైలు, గ్రామ మరియు వార్డు సచివాలయ మహిళా పోలీసులు, పొదుపు సంఘాల మహిళలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## కోసిగి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ? -జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

### -నేరాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి.-పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలన




కోసిగి, (మంత్రాలయం) , మే 20(శ్రీచక్ర) : మంత్రాలయం నియోజకవర్గం, కోసిగి పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళా చట్టాల పై మహిళలకు , నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోసిగి సిఐ మంజునాథ్ , కోసిగి ఎస్సై రమేష్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నాగేంద్ర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన శ్రీ ఇమ్మడి కాశీనాథ్




మార్కాపురం మే 20 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ . మీడియా సమావేశం నిర్వహించి,పార్టీకి.చెందిన. ప్రచార..కోఆర్డినేటర్‌గా ఉన్న జడ బాలనాగేంద్ర చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.×ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ, ఇటీవల ఒంగోలులో జరిగిన మీడియా సమావేశంలో బాల నాగేంద్ర, మాజీ మంత్రి వర్యులు శ్రీ, జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ని మరియు వారి కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు.చేయడం.దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే.విధంగా.ఉన్నాయని.విమర్శించారు.×గతంలో బాలినేని శ్రీనివాసరెడ్డి గారిని ప్రశంసించిన బాల.నాగేంద్ర,.కొద్ది.రోజుల్లోనే.తన.వైఖరిని .మార్చుకోవడం.అనుమానాస్పదంగా ఉందన్నారు. ఎవరో ప్రభావం వల్ల లేదా ఇతర ప్రయోజనాల కోసం ఈ విధంగా ఆరోపణలు చేస్తున్నారనే సందేహం వ్యక్తం చేశారు.అదేవిధంగా, జనసేన పార్టీకి ఇటీవల కొత్త ఉత్సాహం వచ్చిందని, ముఖ్యంగా ఒంగోలు మరియు పశ్చిమ ప్రాంతాల్లో పార్టీ బలపడుతుందని తెలిపారు. జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి మార్గ దర్శకత్వంలో కొత్త కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు.ఇలాంటి సమయంలో కొందరు వ్యక్తులు పార్టీ అభివృద్ధిని అడ్డుకోవడానికి.కుట్రలు .చేస్తున్నారని, కార్యకర్తల మధ్య అపోహలు సృష్టించే.ప్రయత్నాలు.చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది ప్రత్యర్థి పార్టీలతో కుమ్మక్కై పార్టీకి నష్టం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.బాల నాగేంద్రను ఉద్దేశించి, "మీరు గతంలో పార్టీకి సేవ చేసిన వ్యక్తి. కానీ ఇప్పుడు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరం. డబ్బు కోసం లేదా ఇతర ప్రయోజనాల కోసం ఈ విధంగా వ్యవహరించకండి" అని హెచ్చరించారు.రాష్ట్ర స్థాయిలో కూడా ఈ పరిణామాలను పార్టీ అధిష్టానం గమనిస్తున్నదని, తప్పు చేసే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని అందరూ కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు విజయరావు నరసింహారావు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, మార్కాపురం ఏఎంసీ డైరెక్టర్ పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు మండ్ల వెంకటయ్య, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, కంబం వెంకట రమణ, బెల్లంకొండ గోపి, ఎం.ఎన్. రెడ్డి, కృష్ణవేణి, వాసవి ప్రియ, మట్టం శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్,మే20( శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైగ్రేడ్ గంజాయి భారీగా పట్టుపడింది. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు గుర్తించారు. నిందితులు విమానం దిగిన వెంటనే డీఆర్ఐ అధికారులకు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని నిలువరించి లగేజీ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితులు అత్యంత చాకచక్యంగా వాటర్ బాటిల్స్, స్నాక్ టిన్స్, ఫుడ్ బాక్సుల్లో హైగ్రేడ్ గంజాయిని ప్యాక్ చేసి స్మగ్లింగ్‌కు ప్రయత్నించారు. మొత్తం 8.705 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.3.05 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన డీఆర్ఐ అధికారులు.. ఇద్దరు నిందితులను ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న డ్రగ్స్ నెట్‌వర్క్, ఇతర సంబంధాలపైనా మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఇటీవల గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు, బంగారం వంటి విలువైన వస్తువులు తరలిస్తూ స్మగ్లర్లు భారీగా పట్టుపడుతున్నారు.

# కర్ణాటక మద్యం పట్టివేత



మంత్రాలయం , మే 20(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం చెక్ పోస్టు దగ్గర అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని చెక్ పోస్టు సిఐ ప్రసాద్ రావు సోమవారం పట్టుకున్నారు. ఆయన తెలిపిన మేరకు మాధవరం చెక్ పోస్ట్ వద్ద సిబ్బంద తో వాహనాలు తనిఖీ చేయగా ఆదోని పట్టణము హనుమాన్ నగర్ చెందిన బోయ సుబ్బమ్మ అనే మహిళ గిల్సుగురు నుండి మాధవరం చెక్ పోస్ట్ వద్ద 196 కర్ణాటక ఒరిజినల్ ఛాయిస్ విస్కీ (90 ఎంఎల్ మద్యం తరలిస్తుండగా మహిళను అరెస్ట్ చేసీ , మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్ల ఆయన తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ కానిస్టేబుల్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

### చోరీలకు పాల్పడుతున్నరైల్వే శాఖలో జూనియర్ ఇంజనీర్ బాలరాజు అరెస్ట్ గుంతకల్ రైల్వే డిఎస్పీ శ్రీనివాసచారి

కర్నూలు, మే 20 (శ్రీచక్ర): పలు రైళ్లలో దొంగతనాలకు పాల్పడిన అనంతపురం జిల్లా యాడికి కి చెందిన పీ. బాలరాజును రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. గత కొన్ని రోజులుగా రైల్లల్లో దొంగతనం జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు రావడంతో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సీసీ కెమోరాల ద్వారా నిందితుడిని గుర్తించామని గుంతకల్లు రైల్వే డిఎస్పీ శ్రీనివాసచారి బుధవారం కర్నూలులో విలేకరులకు వివరించారు. నిందితుడు రైల్వే శాఖలో జూనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తు దొంగతనాలకు పాల్పడడం గమనార్హం. రైలులో నిద్రిస్తున్న ప్రయాణికుల బ్యాగులను దొంగలించి అందులో ఉండే విలువైన వస్తువులు తీసుకుని మిగిలినవి తగలబెట్టే వాడని డిఎస్పీ తెలిపారు. నిందితుడి నుంచి 20 తులాల బంగారు ఆభరణాలు,20 వేల నగదు,13 మొబైల్ ఫోన్లు,6 ట్యాబ్ టాప్ లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### పెద్దకడుబూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నేరాల నియంత్రణ కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, పోలీసు స్టేషన్ రికార్డులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




పెద్దకడుబూరు, మే, 20 (శ్రీ చక్ర) :-పెద్దకడుబూరు మండల పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు వాటి స్థితిగతులను నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణకు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులు పోలీసుస్టేషన్ ను




ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.సైబర్ నేరాల పై, మహిళా చట్టాలపై మహిళలకు , నూతన చట్టాల పై, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కర్నూలు ఎస్పీతో పాటు కోసిగి సిఐ మంజునాథ్ , పెద్దకడుబూరు ఎస్సై మారుతి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి .. - టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం , మే 20, (శ్రీచక్ర) : నిరుపేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిది ఒక భరోసాగా నిలుస్తుందని మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో కోసిగి టౌన్‌కు చెందిన గుండెకల్లు ఈరమ్మ కాన్సర్ చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (ఎల్ ఓ సి) కింద మంజూరైన రూ. 4,లక్షల చెక్కును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని కొనియాడారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి, వారికి అండగా నిలుస్తూ ఈ సహాయం అందేలా చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అలాగే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సహకరించిన మన మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి కి ఈరమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



శ్రీచక్ర SREECHAKRA TELUGU DAILY



# నిర్మాణాలు పూర్తయిన మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లను సొసైటీ లకు అప్పగించాలి

## నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న ఎంపీఎఫ్‌సీ లను త్వరితగతిన పూర్తి చేయాలిXజిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి






కర్నూలు, మే 20 (శ్రీచక్ర): నిర్మాణాలు పూర్తయిన మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లను సొసైటీ లకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు..బుధవారం కలెక్టరేట్ లో మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ కు సంబంధించిన జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ (డీఎల్ఐసీ) సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న 23 ఎంపీఎఫ్‌సీ లను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు... 50 గోదాముల నిర్మాణాలు పూర్తయినప్పటికీ కేవలం 5 మాత్రమే సొసైటీ లకు స్వాధీనం చేశారని, త్వరితగతిన మిగిలిన సెంటర్లను కూడా హ్యాండోవర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా కో ఆపరేటివ్ అధికారిని ఆదేశించారు.. సమావేశంలో డిసిఓ శిరీష, కే డి సి సి బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉమామహేశ్వర రెడ్డి, ఏపీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ రంగనాథ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు..

# ఎరువుల స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి



మంత్రాలయం , మే 20, (శ్రీచక్ర) : విత్తనాలు , ఎరువుల స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని మండలలోని ఎరువుల దుకాణదారులకు ఎమ్మిగనూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అధికారి ఎస్ఎండి ఖాద్రి సూచించారు. సోమవారం ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించిన ముందస్తు సన్నద్ధతలో భాగంగా మండల వ్యవసాయాధికారి జీరాగణేష్ తో కలిసి మంత్రాలయం మండల ఇన్‌పుట్ డీలర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు మరియు ఎరువుల స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి.బిల్ బుక్స్ మరియు ఈ-పాస్ విక్రయాల నమోదులను సరిగా నిర్వహించాలి. డీబీటీ నమోదు చేసిన వివరాలు జారీ చేసిన బిల్లులకు పూర్తిగా అనుగుణంగా ఉండాలి.పానిక్ సేల్స్ చేయరాదు.అనధికారిక అంతర్రాష్ట్ర ఎరువుల రవాణా నిషేధం.సబ్సిడీ ఎరువులను పారిశ్రామిక అవసరాలకు మళ్లించరాదు.ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎరువులు మరియు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్లను పొదుపుగా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలి. అధిక మోతాదులో యూరియా వినియోగించకుండా రైతులకు సూచనలు ఇవ్వాలి. అవసరానికి మించి యూరియా వినియోగించడం వల్ల చీడపీడలు మరియు వ్యాధులు పెరిగి రైతుల సాగు ఖర్చులు అధికమయ్యే అవకాశం ఉందని తెలిపారు.భారతి మాత బచావో"లో భాగంగా నేల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా భూసారాన్ని కాపాడడంతో పాటు పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

### జీవితంలో బాల్యం ఎంతో గొప్పది : డాక్టర్. శంకర్ శర్మ

కర్నూలు స్పోర్ట్స్, మే 20 (శ్రీ చక్ర ) :కర్నూలులో పార్కులు, మైదానాలు అభివృద్ధి చెందడం ఎంతో సంతోషంగా ఉందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. కర్నూలులో వేసవి శిక్షణ తరగతులు క్రీడా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 80 శిబిరాలు ఏర్పాటు చేశారు. కర్నూలు బుధవార పేటలోని పార్క్ ఆవరణలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు డాక్టర్. శంకర్ శర్మ పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ బుధవార పేట లాంటి ఏరియాలో చక్కటి పార్క్ ఏర్పాటు చేశారని, దీని వల్ల చిన్నారులు క్రీడల్లో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కర్నూలులో క్రీడాకారులు అభివృద్ధి చెందేందుకు మంత్రి టీజీ. భరత్ తో పాటు క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు మంచి ఆహారంతో పాటు పండ్లు, తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి సంస్థ అధికారి భూపతి రావు, కోచ్ [redacted]



# భూగర్భ జలాల పెంపుదలకు విస్తృత చర్యలు: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, మే 20 (శ్రీచక్ర): జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల పెంపుదలకు విస్తృత చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం వెల్దుర్తి మండలంలో నిర్వహిస్తున్న జలధార?జలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగులవంకలో చేపట్టిన పూడికతీత పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జలధార-జలహారతి కార్యక్రమం కింద 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభించడం జరిగిందన్నారు. భూగర్భ జలాలను పెంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా చెరువులని ఫీడ్ చేసే కాలువలు, వంకలు, వాగులు, బుష్ క్లియరెన్స్ లాంటివి క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. వెల్దుర్తి ఫీల్డ్స్ నుంచి వచ్చే క్యాచ్‌మెంట్ నీరు నాగులవంకలో చేరి, అక్కడి నుంచి నార్లపురం వద్ద పెద్ద వాగు ద్వారా హంద్రీలోకి ప్రవహిస్తుందని తెలిపారు. వెల్దుర్తి గ్రామంలో 350 వర్క్స్ గుర్తించడం జరిగిందని, అందులో 154 శాంక్షన్ చేశామని, ఇప్పటికీ 62 గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఇక్కడ ఐదు లక్షల వర్త్ తో లేబర్ కాంపోనెంట్‌తో 120 మంది మనుషులు 3 రోజుల నుంచి వర్క్ చేస్తున్నారన్నారు. వెల్దుర్తి గ్రామంలో 5.2 మీటర్ల లోతులో నీరు ఉందని, దాన్ని 3 మీటర్లకి తీసుకుని రావాలన్నారు. ఇక్కడ పనులు పూర్తై వర్షాలు పడిన తర్వాత వర్షం నీరంతా కూడా ఇక్కడ చేరి భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అన్ని మండలాల్లో కలిపి 5500 పనులను గుర్తించడం జరిగిందన్నారు. 5500 పనులలో ఇప్పటికే 3500 పనులకు శాంక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో 1600 నుండి 1700 వరకు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. 40 ఏళ్ల నుండి పులికుంట ట్యాంక్ నిండలేదని చెప్తున్నారని, కాబట్టి ముందు ఆ ట్యాంక్ దగ్గర పనులు చేసి చెరువు నిండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైతే ఉపాధి హామీ శ్రామికులతో పని చేయించలేమో, అక్కడ ఎక్స్‌కవేటర్స్, జెసిబిలు పెట్టించి పనులు చేయిస్తున్నామన్నారు. వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వారు నిర్ధారించారు కాబట్టి, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతి ద్వారా సాగు చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఆ పద్ధతి ద్వారా భూమి తాలూకా సారం పెరుగుతుందన్నారు.. ఈ పంటను రైతులు అమ్ముకుంటే ఎండాకాలం పంట లేకపోయినా 30 వేల రూపాయల వరకు మిగులుతుందన్నారు. అదే విధంగా పాడి పశువులను కూడా పెంచుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఎండకి భూమి ఎక్స్పోజ్ అయినప్పుడు 50 డిగ్రీలు టెంపరేచర్ ఉంటుందని, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ పంటలో టెంపరేచర్ చూస్తే 30 డిగ్రీలు ఉంటుందన్నారు. ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లి చేయకుండా తప్పనిసరిగా చదివించాలన్నారు. అమ్మాయిలు చదువుకుని తమ కాళ్లపై నిలబడేలా ప్రోత్సహించాలన్నారు. వారు మంచి స్థాయికి చేరుకుని కుటుంబాన్ని కూడా బాగా చూసుకుంటారన్నారు. కాబట్టి బాల్య వివాహాలకు దూరంగా ఉండి, ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అక్షరాంధ్ర' కార్యక్రమం ఈ సంవత్సరం కూడా చేపడుతున్నామన్నారు. గత అక్షరాంధ్ర కార్యక్రమంలో 60 ఏళ్లు, 65 ఏళ్లు, 70 ఏళ్ళ ఉన్నవారు కూడా వచ్చి రాత్రి బడిలో చదువుకోవడం జరిగిందన్నారు. అక్షరాంధ్ర లో భాగంగా పెట్టిన పరీక్షలో 100% పాస్ అయ్యారన్నారు. ఈ సంవత్సరం కూడా 100 శాతం పాస్ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఏడాది 1,85,000 మంది పాస్ అయ్యే విధంగా లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. గత సంవత్సరం 1,60,000 మంది పాస్ అయ్యారన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. ఎండాకాలం కాబట్టి ఉపాధి హామీ శ్రామికులు ఉదయం 6 గంటలకు పనులకు రావాలన్నారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్, డ్వామా ఏపిడి పద్మ, తదితరులు పాల్గొన్నారు

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి:నిర్లక్ష్యం సహించము



## ప్రతి రోగి వివరాలను ఆబా పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి

## ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ.సిరి

కర్నూలు, మే, 20 (శ్రీచక్ర): రోగులకు మెరుగైన వైద్యం అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని, ప్రతి రోగి వివరాలను ఆబా పోర్టల్ లో తప్పకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.బుధవారం కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల నిల్వలు, వ్యాక్సినేషన్ మందుల అందుబాటు, ఫార్మసీ నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యాక్సినేషన్‌కు సంబంధించిన మందుల నిల్వలు, వాటి వినియోగ విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి రోజువారీగా ఎంతమంది ఓపీకి వస్తున్నారు? ఏ రకాల వ్యాధులతో చికిత్స కోసం ప్రజలు వస్తున్నారు? అనే అంశాలపై వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆరా తీశారు. దీనికి స్పందించిన వైద్యాధికారులు రోజుకు సుమారు 30 నుంచి 50 మంది వరకు ఓపీకి వస్తున్నారని తెలిపారు. ప్రధానంగా బీపీ, షుగర్, ఒళ్ళు నొప్పులు, కుక్క కాటు కేసులు, వడదెబ్బలకు సంబంధించిన సమస్యలతో ప్రజలు చికిత్స కోసం వస్తున్నారని వివరించారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రోగి వివరాలను ఆబా (ఀఊఀ) పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఆరోగ్య సేవల్లో డిజిటల్ నమోదు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, రోగుల ఆరోగ్య సమాచారం సమగ్రంగా నమోదైతే భవిష్యత్తులో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు మరియు వారి కుటుంబ సభ్యులతో కూడా కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది సమయానికి అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారని, చికిత్స సంతృప్తికరంగా ఉందని ప్రజలు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సున్నిపెంట భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు

## రూ.10 కోట్లతో సున్నిపెంటలో రోడ్లు, తాగునీటి అభివృద్ధి పనులు వేగవంతం:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల, మే 20 )శ్రీచక్ర): శ్రీశైలం డ్యామ్ పరిసర ప్రాంతాల అభివృద్ధి, భూముల వినియోగం, ప్రభుత్వ ప్రణాళికలు మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. మంగళవారం సున్నిపెంటలో రూ.10 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆస్తులన్నీ ప్రజలకే చెందుతాయని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీలు, ఆసుపత్రులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సున్నిపెంట ప్రాంతంలో మరిన్ని డ్రైనేజీలు, అంతర్గత రహదారుల అవసరం ఉన్నట్లు గుర్తించామని, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసి, త్వరలోనే పరిపాలనా మంజూరులు పొందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'జలహారతి' కార్యక్రమం సందర్భంగా శ్రీశైలం డ్యామ్ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు, స్థానిక ఎమ్మెల్యే ప్రాంత అభివృద్ధి అవసరాలు, రహదారుల పరిస్థితిని వివరించారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం డ్యామ్ నిర్మాణ చరిత్రను ప్రస్తావిస్తూ, 1963 జూలై 19న డ్యామ్‌కు పునాది పడిందని గుర్తు చేశారు. అప్పట్లో ఈ ప్రాంతం మొత్తం అటవీ శాఖ పరిధిలో ఉండేదని, రిజర్వ్ ఫారెస్ట్ మరియు వైల్డ్‌లైఫ్ శాంక్చురీ నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. అనంతరం డ్యామ్ నిర్మాణ అవసరాల కోసం అటవీ భూమిని డీ-రిజర్వ్ చేసి, 1964 నుంచి 1968 మధ్యకాలంలో సుమారు 1468 ఎకరాలను శ్రీశైలం డ్యామ్ నిర్మాణానికి కేటాయించారని, ప్రస్తుతం ఆ భూములు నీటి పారుదల శాఖ పరిధిలో ఉన్నాయని వివరించారు. ఇటీవల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించిన భూసర్వేలో కొండవాలు ప్రాంతాల్లో భూమి జారిపోవడంతో ప్రస్తుతం 1427 ఎకరాల 24 సెంట్ల భూమి అందుబాటులో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సర్వే ప్రకారం ఈ ప్రాంతంలో ఇళ్లు, వాణిజ్య సముదాయాలు కలిపి మొత్తం 5,824 నిర్మాణాలు ఉండగా, 22 వేలకుపైగా జనాభా నివసిస్తున్నట్లు వెల్లడించారు. డ్యామ్ నిర్మాణం మరియు కాలువల నిర్మాణానికి సుమారు 450 ఎకరాల భూమిని వినియోగించారని తెలిపారు. మిగిలిన భూమిలో ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల కోసం వివిధ కేడర్లకు చెందిన సిబ్బందికి సుమారు 2,360 క్వార్టర్స్ నిర్మించారని కలెక్టర్ చెప్పారు. అదనంగా పాఠశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు, ఆసుపత్రి, పోస్టాఫీస్, బ్యాంకులు తదితర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు భూములను కేటాయించారని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన ప్రజలు కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. సున్నిపెంట ప్రాంత భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను సేకరించే ప్రక్రియను ప్రజల సౌలభ్యం దృష్ట్యా పొడిగించామని, ఇంకా సమస్యలపై దరఖాస్తులు ఇవ్వని వారికి గురు, శుక్ర, శనివారాల వరకు అదనపు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిపత్రం, రిటన్ స్టేట్మెంట్‌ను సమగ్రంగా పరిశీలించి క్రోడీకరించి ప్రభుత్వం మరియు గౌరవ న్యాయస్థానానికి పూర్తి స్థాయి నివేదిక సమర్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు. గతంలో జారీ చేసిన జీవోలు, రెగ్యులరైజేషన్ విధానాలు, ప్రభుత్వ ఉత్తర్వులను సమగ్రంగా అధ్యయనం చేసి, సున్నిపెంట వాస్తవ్యులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఉద్యోగులు లేదా రిటైర్డ్ ఉద్యోగులు అనే తేడా లేకుండా, ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు 125 ఎకరాల భూమి, సుమారు 2,300 ఇళ్లను సర్వే పరిధిలోకి తీసుకున్నామని, మిగిలిన ప్రాంతాలపై కూడా పూర్తి స్థాయి హోలిస్టిక్ అధ్యయనం చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలు రిటన్ స్టేట్మెంట్ సమర్పించినందుకే వెంటనే ఖాళీ చేయించే పరిస్థితి ఉండదని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఈ ఏడాది రోడ్ల నిర్మాణానికి కేటాయించిన రూ.25 కోట్లలో దాదాపు రూ.10 కోట్లు సున్నిపెంట ప్రాంతానికే మంజూరు కావడం ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ, సున్నిపెంట గ్రామ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు అందజేస్తున్న నోటీసులను స్వీకరించి, ప్రభుత్వం గతంలో జారీ చేసిన ఇంటి పట్టాలు, సంబంధిత పత్రాలను సమాధానంగా సమర్పించాలని ప్రజలకు సూచించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సున్నిపెంట ప్రజలకు అన్యాయం జరగనివ్వబోమని, గ్రామ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రోడ్లు, త్రాగునీటి సదుపాయాల కోసం రూ.10 కోట్లు మంజూరు చేశామని, త్వరలోనే ఇంటింటికీ కుళాయి ద్వారా ప్రతిరోజూ తాగునీరు అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామంలోని ఎక్కువ భాగం వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన పనులను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ, పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## తాటి ముంజలు తిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు





చిత్తూరు :- కుప్పంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి దంపతులు తంజమ్మకొట్టాలు వద్ద ఆగారు. కల్లుగీత కార్మికులు తాటిముంజలు తీస్తుండగా కాన్వాయ్‌ను నిలిపి వారి వద్దకు వెళ్లిన సీఎం చంద్రబాబు దంపతులు.. "ముంజలు తీసి ఇవ్వండి... రుచి చూస్తాం.." అని అడిగారు. కార్మికులు అందించిన తాజా తాటి ముంజలను సీఎం దంపతులు రుచి చూశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులతో ముఖ్యమంత్రి కాసేపు ఆత్మీయంగా సంభాషించారు. వారి పనితీరు, కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఈ నెల 22 నుండి కడపలో మూడు రోజుల పాటు 'రైతు పండుగ'రైతు సోదరులు పాల్గొని విజయవంతం చేయాలి

### మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి పిలుపు

పులివెందుల మే 20:వ్యవసాయం, దాని అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు కడపలోని మేడా కన్వెన్షన్ సెంటర్లో మూడు రోజుల పాటు 'రైతు పండుగ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పులివెందుల మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ భారీ కార్యక్రమం జరగనుంది. ఈ పండుగలో ముఖ్యంగా 'అగ్రి ఇన్నోవేషన్ మరియు హార్టికల్చర్ ఎక్స్పో 2026' కు సంబంధించి ఆధునిక సాంకేతిక పద్ధతులు, డ్రోన్ టెక్నాలజీ, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద అత్యాధునిక వ్యవసాయ పరికరాల ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ప్రకృతి వ్యవసాయం, హార్టికల్చర్, విలువ ఆధారిత పద్ధతులు, అగ్రి ఇన్నోవేషన్ హ్యాకథన్, అగ్రిటెక్ మరియు స్మార్ట్ రైతు సేవలపై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే దిశగా రైతులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని చెన్నారెడ్డి పేర్కొన్నారు. కావున, పులివెందుల మండలంలోని రైతు సోదరులందరూ ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఈ మూడు రోజుల ప్రదర్శనలో తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జూనియర్ ఎన్ టీ ఆర్ అభిమానుల రక్తదానం డాక్టర్ సుకన్య

పులివెందుల మే 20:-జూనియర్ ఎన్ టీ ఆర్ అభిమానుల రక్తదానం అభినందనీయం అని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య పేర్కొన్నారు. సినీ నటుడు జూనియర్ ఎన్ టీ ఆర్ 43 వ జన్మదినం సందర్భంగా పులివెందుల పట్టణ అభిమానుల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలోని రక్తనిధి యందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆసుపత్రి ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య, పట్టణ అభిమానుల అసోసియేషన్ అధ్యక్షులు పీవీ,రమణ, ఉపాధ్యక్షులు నబీరసూల్,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభిమానాన్ని ఎన్నో రకాలుగా తెలుపతారని, కానీ మరొకరికి ప్రాణదానాన్ని ఇచ్చే రక్తదానం అన్ని దానాలకన్నా ఎంతో గొప్ప కార్యక్రమం అని, ఇందులో జూనియర్ ఎన్ టి ఆర్ అభిమానులు వినూత్న సేవా కార్యక్రమం, 50 మంది పులివెందుల ప్రాంత యువ అభిమానులు రక్తదానం తో తమ అభిమాన నటుడు జూనియర్ ఎన్ టి ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం ఎంతో శుభ పరిణామం అని రక్తదానం చేసిన అభిమానులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్ శివ, రామాంజి, జహీర్ షాకీర్, ప్రసాద్, రహీం, బాషా,ఓమ్ కిరణ్, ఓబులేసు, లోకేష్,పీజీఆర్ తదితరులు పాల్గొన్నారు.




# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### పట్టాదారు పాసు బుక్ పంపిణి, మ్యుటేషన్, రీ-సర్వే, , సెన్సెస్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి:జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్





తిరుపతిజిల్లాలో రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూసేకరణ, ఏపీఐఐసీ పరిశ్రమల ప్రాజెక్టులు, పట్టాదారు పాసు బుక్ పంపిణి, మ్యుటేషన్, రీ?సర్వే, ఖుఖీూ, సెన్సెస్ తదితర అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను ప్రణాళికాబద్ధంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల పనులు, వైజాగ్?చెన్నై కారిడార్ పైప్‌లైన్ పనులు, ఏపీఐఐసీ పరిశ్రమల అభివృద్ధి, దుగ్గరాజపట్నం ప్రాజెక్టు, ఏడీబీ రోడ్లు, శ్రీ సిటీ, ఎల్‌జీ ఫేజ్?1,2, స్పేస్ సిటీ ఫేజ్?1,2,3,4, నాయుడుపేట ఫేజ్?2, వానెల్లూరు, పాగలి తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పెండింగ్ భూ సమస్యలు మరియు పట్టాదారు పాసు బుక్ పంపిణి, మ్యుటేషన్, రీ?సర్వే, ఖుఖీూ, సెన్సెస్ తదితర అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ, ఏపీఐఐసీ పరిధిలోని ఎల్‌జీ ఫేజ్?1,2,3, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, నాయుడుపేట ఫేజ్?2, వానెల్లూరు, పాగలి తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెబ్‌ల్యాండ్‌కు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ మరియు అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వైజాగ్?చెన్నై కారిడార్ పైప్‌లైన్ పనులు, నడికుడి?శ్రీకాళహస్తి, ఏర్పేడు?వూడి, గుమ్మడి వూండి?గూడూరు, గూడూరు?రేణిగుంట, తిరుపతి?కాట్పాడి, అర్కోణం?రేణిగుంట రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నాయుడుపేట?రేణిగుంట, రేణిగుంట?కడప, రేణిగుంట?చెన్నై రహదారి విస్తరణ పనులు, ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పేర్కొన్నారు. సాగరమాల పథకం కింద చేపడుతున్న ప్యాకేజీ?2,3,4 జాతీయ రహదారి పనులు నాణ్యతతో పూర్తి కావాలని, రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఫారెస్ట్, జలవనరుల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ?5, ఏడీబీ రోడ్ల పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పట్టాదారు పాసు బుక్ పంపిణి కార్యక్రమాన్ని వేగవంతం చేసి అర్హులైన రైతులకు త్వరితగతిన అందజేయాలని సూచించారు. మ్యుటేషన్ దరఖాస్తులను నిర్దేశిత గడువులోపు పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమయానికి సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రీ?సర్వే కార్యక్రమంలో గ్రామ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసరిహద్దుల నిర్ధారణ, రికార్డుల సవరణ, సాంకేతిక అంశాలపై క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అయిన ఖుఖీూ ద్వారా వచ్చిన వినతులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన కేసుల్లో రైతులు, భూయజమానులతో సమన్వయం పాటిస్తూ చట్టపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. పరిహారం చెల్లింపులు, అవార్డు ప్రక్రియలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణను పారదర్శకంగా పూర్తి చేయాలని తెలిపారు. సెన్సెస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో డేటా సేకరణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత సిబ్బందికి తగిన మార్గదర్శకాలు అందించాలని సూచించారు. స్వీయ గణన, గృహ గణన కార్యక్రమాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రతి అంశంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పనుల్లో జాప్యం లేకుండా ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్‌మాండ్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, శ్రీ సిటీ లీగల్ అడ్వైజర్ భాను, సంబంధిత తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సెక్షన్ అధికారులు భాస్కర్, శివప్రసాద్, భూసేకరణ విభాగ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పులివెందుల సెంట్రల్ బోలేవార్డ్ ఆక్రమణలపై ఉక్కుపాదం కఠిన చర్యలు తప్పవని పోలీసు, మున్సిపల్ అధికారుల హెచ్చరిక





పులివెందుల మే 20:-పట్టణ సౌందర్యానికి ప్రతీకగా, కోట్ల రూపాయల ప్రజాధనంతో అత్యంత సుందరంగా నిర్మించిన పులివెందుల సెంట్రల్ బోలేవార్డ్ ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై అధికారులు తీవ్రంగా స్పందించారు. పాదాచారుల హక్కులకు భంగం కలిగిస్తూ, ప్రజా రవాణాకు ఆటంకంగా మారిన ఆక్రమణలను సహించేది లేదని పోలీసు, మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు. గత కొద్దిరోజులుగా కొంతమంది దుకాణదారులు, హోటల్ యజమానులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఫుట్‌పాత్‌లను వ్యాపార కేంద్రాలుగా మార్చుకున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. పాదాచారుల కోసం ఏర్పాటు చేసిన బల్లాలను సైతం కొందరు తమ షాపుల వద్దకు తరలించుకోవడంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వాహనాల మధ్య నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ తీవ్రమైన సమస్య పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ దృష్టికి వెళ్లడంతో ఆయన తక్షణమే స్పందించారు. డీఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, స్పెషల్ పార్టీ పోలీసులు, మరియు ట్రాఫిక్ సిబ్బంది క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగారు. ఆక్రమణదారులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఇకపై ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో ప్రత్యేక డ్రైవ్ ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ స్పందిస్తూ.. గతంలో హెచ్చరికలు చేసినప్పటికీ కొందరు నిబంధనలను బేఖాతరు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల భద్రత ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొంటూ, త్వరలోనే ట్రాఫిక్ సీఐతో కలిసి ఒక ప్రత్యేక సంయుక్త డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా ఆక్రమణలను పూర్తిగా తొలగించడమే కాకుండా, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.

## పులివెందుల విజయహోమ్స్ లో రూ. 12.86 కోట్ల పర్యాటక శాఖ భవనం వృథా ప్రజాధనం దుర్వినియోగంపై స్థానికుల ఆగ్రహం



పులివెందుల మే 20:పులివెందుల పట్టణంలోని విజయహోమ్స్ ప్రైవేట్ వెంచర్‌లో పర్యాటక శాఖకు సంబంధించిన ప్రభుత్వ భవనాలు మూడేళ్లుగా నిరుపయోగంగా మారి, రూ. 12.86 కోట్ల ప్రజాధనం పూర్తిగా వృథాగా పడి ఉండటంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి??. కొన్ని కోట్ల రూపాయలతో నిర్మించిన భవనం ప్రస్తుతం కార్ల పార్కింగ్ స్థలం గా మారడం గమనార్హం??గత ప్రభుత్వ హయాంలో విజయహోమ్స్ అనే ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వెంచర్ లోపల క్లబ్ హౌస్ ఏర్పాటు కోసం ఒక భారీ భవనాన్ని నిర్మించారు. నిబంధనలకు విరుద్ధంగా, ఒక ప్రైవేట్ వెంచర్ లోని నిర్మాణాన్ని నాటి ప్రభుత్వం ఏకంగా రూ. 12.86 కోట్లు వెచ్చించి పర్యాటక శాఖ తరఫున కొనుగోలు చేసింది. కేవలం కొందరికి లబ్ధి చేకూర్చేందుకే ఈ కొనుగోలు జరిగిందనే ఆరోపణలు ???. ఈ భవనాన్ని కొనుగోలు చేసి మూడేళ్లు గడుస్తున్నా, నేటికీ దీనిని ఎలాంటి ప్రభుత్వ లేదా పర్యాటక అవసరాలకు వినియోగించలేదు. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఈ ఖరీదైన నిర్మాణం పాడవుతోంది. రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా ఈ వృథా ఆస్తిని ప్రజోపయోగంలోకి తీసుకురావడానికి లేదా ఈ కొనుగోలు వ్యవహారంపై విచారణ జరిపించడానికి ఎలాంటి దృష్టి సాధించడం లేదని స్థానికులు నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి??. వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి, ఈ రూ. 12.86 కోట్ల ప్రజాధనం వృథా కాకుండా ఆ భవనాన్ని ప్రజలకు ఉపయోగపడేలా, వినియోగించుకోవాలని స్థానిక ప్రజలు, పౌర సమాజ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## పులివెందుల డివిజన్ ఇన్చార్జి ఈ ఈ గా బాధ్యతలు స్వీకరించిన హరిసేవ నాయక్

పులివెందుల మే 20పులివెందుల డివిజన్ ఇన్చార్జి ఈఈ గా హరి సేవ నాయక్ బుధవారం పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని తప్పకుండా ప్రతి ఒక్క వినియోగదారికి న్యాయం చేసే విధంగా అడుగులు వేస్తానని అనంతరం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాదంపాలు పంపిణీ కార్యక్రమం లో కూడా పాల్గొన డం జరిగిందని. ఈ సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క విద్యుత్ అధికారులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఈ గురు మోహన్ రెడ్డి, ఏడి నాగేంద్ర, కడప రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి అశోక్ బాబు, డివిజన్ ప్రెసిడెంట్, పుల్లయ్య, , లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి, లైన్మెన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిక ప్రకటన :- బాల్య వివాహాలు మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీ మీద అవగాహన కార్యక్రమం



పులివెందుల మే 20. పులివెందుల లో నీ బెస్తవా రి పల్లి అంగన్వాడీ సెంటర్ మరియు వేల్పుల అంగన్వాడీ సెంటర్ లలో డిప్యూటీ డెమో ఆర్. ప్రసన్న లత ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు మరియు టీనేజ్ గర్భధారణ బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. చిన్న వయసులో గర్భధారణ వల్ల తల్లి మరియు శిశువు ఆరోగ్యానికి ప్రమాదాలు మరియు శిశువు లు తక్కువ బరువు తో లేదా నెలలు నిండక ముందేపుట్టే ప్రమాదం వుంది మరియు మరణాలు పెరుగుతాయి. బాల్య వివాహాలు బాలికల చదువును ఆపి వారి అభివృద్ధిని అడ్డుకుంటాయి. సమాజంలో బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత. తల్లిదండ్రులు మరియు సమాజం బాలికల విద్య మరియు ఆరోగ్యంపై అవగాహన పెంచాలి. మరియు తల్లి దండ్రు లు పిల్లల తో స్నేహ పూర్వ కంగా మాట్లాడి సరి యైన మార్గ దర్శనం ఇవ్వాలి,బాల్య వివాహాలు మరియు టీనేజ్ గర్భధారణను నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు చాలా అవసరం మరియు వెంట వెంటనే గర్భం ధరించటం వలన మరియు ప్రసవాలు వలన తల్లిలో పోషకాహారం లోపం మరియు తీవ్ర మై న రక్త హీనతకు కారణమవుతాయి,సరి యైన వివాహ వయసు లో పెళ్లి ల్లు అమ్మాయి లకు 18అబ్బా యిలకు 21చేసుకోవా లని తెలియ చేసారు. ఈకార్యక్రమంలో ఉషారాణి హెచ్ ఈ ఓ, రమేష్ సూపెర్వైసోర్, నవనీత ఏఎన్ఎం,వీణ సిహెచ్ఓ, మరియు వసుధ అంగన్వాడీ కార్యకర్త, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీలో కాపు నేతల యాక్టివ్

విజయవాడ, మే 20, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం కనిపిస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉండగా పదవులు, ఆర్థికంగా లాభ పొందిన వారిలో రెడ్డి సామాజిక వర్గం నేతలు అధికం. కానీ ఇప్పుడు ఆ పార్టీకి ఓటమి ఎదురైన తర్వాత పూర్తిగా సామాజిక వర్గం నేతలు సైలెంట్ అయ్యారు. జగన్ ఎంతవరకు కాపు నేతలతో రాజకీయం చేస్తున్నారు. తమ వారిని మాత్రం రక్షించుకునే పనిలో ఉన్నారు. ఈ రాజకీయం తెలియక వైసీపీలో కాపు నేతలు జగన్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ప్రయోజనాలు రెడ్డి సామాజిక వర్గం నేతల వైతే.. కేసులతోపాటు వివాదాస్పద ముద్ర కాపు నేతలకు దక్కుతోంది. ఇది ఎంత మాత్రం కాపు నేతలు గ్రహించడం లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో..వైసీపీ ప్రభుత్వంలో సకల శాఖమంత్రిగా ఉండేవారు సజ్జల రామకృష్ణారెడ్డి. రాజ్యసభ సభ్యుడితో పాటు టీటీడీ చైర్మన్ పదవి అనుభవించారు వైవి సుబ్బారెడ్డి. ఉత్తరాంధ్రకు సమన్వయకర్తగా ఉంటూ.. బాగానే వెనకేసుకున్నారు విజయసాయిరెడ్డి. అమరావతి పై విషం కక్కుతూ అడుగడుగునా అడ్డుకున్నారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. రాయలసీమను తన కనుసైగతో శాసించారు పుంగనూరు పెద్దిరెడ్డి. తాడిపత్రిలో సవాల్ చేస్తూ నిలిచారు కేతిరెడ్డి పెద్దారెడ్డి. గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ హడావిడి చేసేవారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. లిక్కర్ స్కాంతో ఎంతో కొంత వెనకేసుకున్నారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఇలా చెప్పుకుంటూ పోతే రెడ్డి సామాజిక వర్గమే సింహభాగం లబ్ది పొందింది. అయితే ఇప్పుడు ఓటమి ఎదురు కావడంతో వారంతా సైలెంట్ అయ్యారు.రెడ్డి సామాజిక వర్గం వెళ్లిపోవడంతో కాపు సామాజిక వర్గంతో రాజకీయం చేస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇది గ్రహించక కాపు నేతలు రెచ్చిపోతున్నారు. అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్,బొత్స సత్యనారాయణ లాంటి వారితో రాజకీయాలు చేస్తున్నారు. మధ్యలో విడదల రజిని, జోగి రమేష్ లాంటి వారితో మాట్లాడిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయిస్తున్నారు. వీరు సైతం జగన్ ఎంత చెబితే అంతా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని, పదవులను, ఆర్థిక ప్రయోజనాలను పంచుకున్న వారు మాత్రం ఇటువైపు చూడడం లేదు. అయితే ఇందులో జగన్ కుల ప్రయోజనం ఉంది. అది గ్రహించలేకపోతున్నారు వైసీపీలో ఉన్న కాపు నేతలు. తాము బాధితులుగా జగన్ చేతిలో మారిన వారు.. కాపులు అన్యాయానికి గురైపోతున్నారు అంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇది ఎంత మాత్రం మంచిది కాదు.ఏపీలో తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్



పార్టీ బలంగా భావిస్తోంది.. అయితే అది ఎలా? ఆ పార్టీకి తెలియాలి. ఎందుకంటే ఆ పార్టీ ప్రజా పోరాటాలు చేయడం లేదు. శాసనసభకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం లేదు. గట్టిగా ప్రశ్నించడం లేదు కూడా. పోనీ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపుతున్నారా అంటే అదీ లేదు. నిన్న పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేశారు. కానీ చాలా నియోజకవర్గాల్లో అసలు ఈ ఆందోళన కార్యక్రమాలు కనిపించలేదు. పెద్ద పెద్ద నేతలు అంతా ముఖం చాటేసారు. అయినా సరే అధికారంలోకి వచ్చేస్తాం అన్న ప్రకటనలు మాత్రం విపరీతంగా వినిపిస్తున్నాయి. అసలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రస్థానం పరిశీలిస్తే 2014 నుంచి 2019 మధ్య ఒకే.. 2019లో అధికారంలోకి వచ్చాక 2024 ఎన్నికలను టార్గెట్ చేసుకొని సంక్షేమ పథకాలను విచ్చలవిడిగా అమలు చేసేసింది. అభివృద్ధిని వదిలేయడంతో ప్రజలు దానిని ఒక నిర్లక్ష్యంగా గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించారు. ప్రజలు ఎలా భావించి కూటమికి అధికారం కట్టబెట్టారో.. అదే మాదిరిగా పాలన సాగుతోంది.ఒకవైపు కూటమిపాలనను పరిశీలిద్దాం. అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతోంది. దానిపై విషం చిమ్ముతుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ. ఇంకోవైపు పోలవరం నిర్మాణం జరుగుతోంది. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఉత్తరాంధ్ర ఐటీ హబ్ గా మారుతుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు రాయలసీమకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. తయారీ రంగ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. రాష్ట్రం లో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అదే సమయంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారుల వేటనిషేధ భృతి, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్.. ఇలా ప్రధాన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ప్రజల్లో సంతృప్తి శాతం కనిపిస్తోంది. గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోంది. ఇన్ని జరిగాక కూడా తాము అధికారంలోకి వచ్చేస్తాం అంటూ పగటి కలలు కంటోంది వైయస్సార్ కాంగ్రెస్.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభకు వెళ్లడం లేదు. ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం కోల్పోయారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల మధ్యకు రావడం లేదు. వస్తేగిస్తే ఆ పార్టీ నేతల అరెస్టు సమయంలో పరామర్శలకు వస్తున్నారు. ప్రజా పోరాటాల్లో పాల్గొనడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పై ఉన్న కోపంతో అమరావతిని పడకేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను అస్తవ్యస్తం చేశారు. అభివృద్ధి లేకుండా సంక్షేమ పథకాలతో మరోసారి అధికారంలోకి రావాలని భావించారు. అది మొన్నటి ఎన్నికల్లో వికటించిన ఆయన గుర్తించలేకపోయారు. ఇప్పటికీ అదే ధోరణితో ముందుకు వెళ్తున్నారు. అయినా అధికారం వచ్చేస్తుంది అంటూ ధీమాతో ఉన్నారు. అది ఎంత మాత్రం తగదు కూడా..

## రాజకీయాల్లోకి మౌనిక...




కర్నూలు మే 20, నంద్యాల రాజకీయ గడ్డపై మరో భూమా వారసురాలి గర్జన వినిపించబోతోంది. దివంగత భూమా నాగిరెడ్డి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, ఇప్పటికే ప్రజాక్షేత్రంలో చురుగ్గా ఉంటున్న భూమా మౌనిక రెడ్డి నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు టాలీవుడ్ హీరో, ఆమె భర్త మంచు మనోజ్ స్పష్టం చేశారు. భూమా కుటుంబం నుంచి మరో కీలక నాయకురాలు అసెంబ్లీ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. మంచు మనోజ్ భార్య భూమా మౌనిక రెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెలువడిన అధికారిక ప్రకటన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఈ దంపతులు కలిసి ప్రారంభించిన ఐక్య ధైర్య సేన సమితి కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితమని చెబుతూనే, మౌనిక రాజకీయ అరంగేట్రంపై మనోజ్ క్లారిటీ ఇచ్చారు. దీంతో భూమా నాగిరెడ్డి ఆశయ సాధన కోసం మౌనిక ప్రత్యక్ష రాజకీయాల్లో తనదైన ముద్ర వేయబోతున్నట్లు స్పష్టమవుతోంది. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిల ద్వితీయ కుమార్తె మౌనికకు రాజకీయాలు కొత్తేమీ కాదు. భూమా నాగిరెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తన సోదరి భూమా అఖిలప్రియ విజయం కోసం గర్భిణీగా ఉండి కూడా ఆమె చేసిన పాదయాత్ర, ప్రసంగాలు అప్పట్లో అందరినీ ఆకట్టుకున్నాయి. మౌనికలో ఉన్న వాగ్ధాటి, ప్రజలతో మమేకమయ్యే నైజం భూమా అనుచరుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం ఒక సెలబ్రిటీ భార్యగానే కాకుండా, కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలిచే ధైర్యవంతురాలిగా ఆమెకు పాత నంద్యాల జిల్లాలో మంచి గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా అఖిలప్రియ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే మౌనిక రెడ్డి మాత్రం కేవలం తన సోదరి వెనుక ఉండిపోయే పాత్రకు భిన్నంగా, సొంతంగా తన రాజకీయ భవితవ్యాన్ని నిర్మించుకోవాలని భావిస్తున్నారు. తన తండ్రికి కంచుకోట లాంటి నంద్యాల నియోజకవర్గం లేదా సమీప ప్రాంతాల్లో ఆమె పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకోవడానికి ఐక్య ధైర్య సేన ద్వారా ఆమె చేస్తున్న పర్యటనలు ఎన్నికల ముందు బలమైన పునాదిగా మారుతున్నాయి.మౌనిక పోటీ చేయడం ఖాయమని మనోజ్ ప్రకటించినప్పటికీ, ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతారనే విషయాన్ని మాత్రం సస్పెన్స్‌గా ఉంచారు. కుటుంబ గౌరవాన్ని కాపాడుతూ, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చే ఏ పక్షం వైపు అయినా మొగ్గు చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. భూమా మౌనిక రెడ్డి రాకతో నంద్యాల, ఆళ్లగడ్డ పాలిటిక్స్ మరింత ఆసక్తికరంగా మారబోతున్నాయి. సోదరి అఖిలప్రియతో కలిసి పని చేస్తారా లేక స్వతంత్రంగా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటారా అన్నది వేచి చూడాలి.

## చిలకలూరిపేట రూరల్ పోలీసుల తనిఖీల్లో రూ. 45 లక్షల నగదు సీజ్

గుంటూరు,చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి తాతపూడి వద్ద ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోలీసులు తెల్లవారుజామున 12:30 గంటల సమయంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో విజయవాడ నుండి చెన్నై వెళ్తున్న 'ఐరా బస్ ట్రావెల్స్' కు చెందిన బస్సులో ప్రయాణిస్తున్న హనీఫ్ మొహమ్మద్ హనీఫ్ అనే వ్యక్తి బ్యాగును సోదా చేయగా, ఎటువంటి పత్రాలు లేని సుమారు 45 లక్షల రూపాయల నగదు లభ్యమైంది

## విశాఖ తూర్పులో టీడీపీ మార్క్ మార్పు

విశాఖపట్టణం మే 20, విశాఖ జిల్లా ఏర్పడిన తరువాత స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళ పాటు ఎన్నికలు జరిగాక వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అతి కొద్ది మంది నేతలలో ఆయన కూడా ఒకరుగా ఉన్నారు.విశాఖ తూర్పు నియోజకవర్గం 2009లో ఏర్పాటు అయిన దగ్గర నుంచి వరసబెట్టి టీడీపీ గెలుస్తూ వస్తోంది. ఇప్పటికి నాలుగు సార్లు ఎన్నికలు జరిగితే అన్ని సార్లూ టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా వెలగపూడి రామక్రిష్ణబాబు ఉన్నారు. ఆయన ఈసారితో ఏకంగా 20 ఏళ్ళ పాటు ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని పాలించిన నేతగా రికార్డు క్రియేట్ చేస్తున్నారు. విశాఖ జిల్లా ఏర్పడిన తరువాత స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళ పాటు ఎన్నికలు జరిగాక వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అతి కొద్ది మంది నేతలలో ఆయన కూడా ఒకరుగా ఉన్నారు. అయితే ఆయనకు సామాజిక సమీకరణల కారణంగా మంత్రి పదవి అయితే దక్కలేదు. మరో వైపు చూస్తే ఆయన తన వారసుడిని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉంచారు. ఇదిలా ఉంటే ఈ మధ్య జరిగిన జిల్లా పార్టీ ఎమ్మెల్యేల సమీక్షా సమావేశంలో అధినేత చంద్రబాబు తూర్పు నియోజకవర్గాన్ని ఉద్దేశించి కొన్ని కీలకమైన కామెంట్స్ చేశారు. అవి ఇపుడు పార్టీలోనూ రాజకీయంగానూ చర్చగా ఉన్నాయని అంటున్నారు. వెలగపూడికి ఓపిక తగ్గింది అంటూ అధినాయకత్వం కామెంట్స్ చేసింది అని ప్రచారం సాగుతోంది. దాంతో పాటుగా తూర్పులో బలంగా ఉన్న సామాజిక వర్గం యాదవులను కూడా కలుపుకుని పోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. దాంతో తూర్పు మీద హైకమాండ్ ఫుల్ ఫోకస్ పెట్టిందని అర్థం అవుతోంది అని అంటున్నారు. ఈ మధ్య టీడీపీ రాష్ట్ర జాతీయ కమిటీల నియామకంలో తూర్పు నియోజకవర్గం నుంచి వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కి కీలక పదవి దక్కింది. అక్కడ ఎమ్మెల్యేగా ఉన్న సీనియర్ నేత వెలగపూడికి అయితే ఏ పదవీ ఇవ్వలేదు. ఆయన వారసుడు కుమారుడు అయిన యువ నేతకు కూడా స్థానం కల్పించలేదు. దాంతో తూర్పు లో మార్పు ఖాయమా



అన్న చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. ఇక ప్రణవ్ గోపాల్ అయితే మంత్రి నారా లోకేష్ టీం లో ఉన్నారని అంటున్నారు. అందుకే ఆయనకు ఎంతో ప్రతిష్టాత్మకమైన వీఎంఆర్డీఏ చైర్మన్ పదవిని కట్టబెట్టడమే కాకుండా మరోసారి కూడా పొడిగించి కొనసాగిస్తున్నారు అని గుర్తు చేస్తున్నారు. ఇపుడు పార్టీలో కూడా కీలకం చేస్తున్నారు అంటే వచ్చే ఎన్నికల్లో తూర్పు అసెంబ్లీ నుంచి ఆయనని పోటీ చేయిస్తారా అన్న చర్చ సాగుతోంది.మరో వైపు తూర్పులో అత్యధిక శాతం బీసీలు ఉన్నారు. వారంతా తమకు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని కోరుతున్నారు. యాదవ సామాజిక వర్గం అయితే గాజువాకతో పాటు తూర్పు కూడా ఇవ్వాలని అపుడే సమ న్యాయం అవుతుందని వాదిస్తోంది. దాంతోనే యాదవులను కూడా కలుపుకుని పోవాలని హైకమాండ్ సూచించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఒకవేళ సామాజిక సమీకరణలను పరిగణనలోకి తీసుకుంటే యాదవుల నుంచి కూడా సమర్ధులైన నాయకులు టీడీపీకి ఉన్నారని గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద చూస్తే 2029 లో సీట్లు కనుక పెరగకపోతే మాత్రం టీడీపీలో భారీ మార్పు ఉంటుందని అంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వెలగపూడి హవా సాగుతున్నప్పటికీ పార్టీదే అంతిమ నిర్ణయం కాబట్టి ఏమి జరుగుతుందో చూడాల్సి ఉందని అంటున్నారు.

## మిత్రపక్షాల మధ్య సీట్ల లెక్కలు

విజయవాడ, మే 20 వచ్చే నెల జరగనున్న నాలుగు రాజ్యసభ స్థానాల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో అమితాసక్తిని రేకెత్తిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమికి అసెంబ్లీలో ఉన్న తిరుగులేని బలంతో, ఈ నాలుగు స్థానాలూ ఏకగ్రీవంగా కూటమి ఖాతాలోకి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. అందుకే అభ్యర్థుల ఎంపిక, మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకాలపై ఇప్పుడు చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు సభ్యులు?ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ, మరియు పరిమల్ నత్వానీల పదవీ కాలం జూన్ 21, 2026తో ముగియనుంది. ఖాళీ అవుతున్న ఈ నాలుగు స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది. అసెంబ్లీలో కూటమికి ఉన్న సుమారు 164 మంది ఎమ్మెల్యేల బలంతో, ఒక్కో స్థానానికి అవసరమైన కోటా ఓట్లు సులభంగా లభిస్తాయి. దీంతో విపక్ష వైఎస్సార్‌సీపీకి ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కూడా లేని పరిస్థితి నెలకొంది.ఈ నాలుగు స్థానాల్లో సీట్ల పంపకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అగ్రనాయకత్వం మధ్య ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిగినట్లు సమాచారం. అందుతున్న సంకేతాల ప్రకారం.. నాలుగు స్థానాల్లో రెండు స్థానాలను తెలుగుదేశం పార్టీ తన వద్దే ఉంచుకుని, ఒకటి జనసేన కు, మరొకటి బీజేపీ కి కేటాయించే అవకాశం ఉంది. జాతీయ రాజకీయాల్లో బీజేపీకి మద్దతుగా ఉండటంతో పాటు, రాష్ట్రంలో జనసేన త్యాగాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.బీజేపీకి కేటాయించే ఒక స్థానంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. తమిళనాడులో పార్టీని బలోపేతం చేసేందుకు, ఫైర్ బ్రాండ్ నేత కె. అన్నామలై ని ఏపీ నుంచి రాజ్యసభకు పంపాలని బీజేపీ హైకమాండ్ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనను పార్లమెంటుకు పంపడం ద్వారా 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి మైలేజీ వస్తుందని ఢిల్లీ పెద్దల వ్యూహం. ఒకవేళ అన్నామలై కాకపోతే, రాష్ట్రానికి చెందిన కీలక నేత లేదా కేంద్ర మంత్రివర్గంలో ఉన్న ఎవరైనా ఒకరికి ఈ అవకాశం దక్కవచ్చు.జనసేన పార్టీకి దక్కే ఒక సీటు కోసం పార్టీలో గట్టి పోటీ నెలకొంది. పవన్ కళ్యాణ్‌కు అత్యంత సన్నిహితులు లింగమనేని రమేష్ పేరు వినిపిస్తోంది.

## ఎమ్మెల్యే నుంచి కేంద్రమంత్రి పదవికి.....

విజయవాడ, మే 20,విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పాతుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన తన వ్యాపారాల్లో తలమునకలై ఉన్నప్పటికీ తన కార్యాలయంలో ఎప్పుడూ సిబ్బందిని అందుబాటులో ఉంచుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. వారంలో రెండు రోజుల పాటు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో టిక్కెట్లను ఇప్పించిన వ్యక్తి బీజేపీలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానాన్ని సుజనా చౌదరి ఆశించారు. కానీ తెలుగుదేశం పార్టీకి పొత్తులో భాగంగా వెళ్లింది. మరొకస్థానమయినా కేటాయిస్తారనుకున్నారు. కానీ చివరకు బీజేపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సుజనా చౌదరిని పరిమితం చేసింది. సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గానికే పరిమితమయినా ఏ మాత్రం ఇబ్బంది పడకుండా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు.టీడీపీలో ఉన్న సమయంలో రాజ్యసభ సభ్యుడిగానూ, కేంద్ర మంత్రిగానూ పనిచేసిన సుజనా చౌదరి ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నా సర్దుకుపోతున్నారు. భవిష్యత్ తనకు అనుకూలంగా మారుతుందని లెక్కలు వేస్తున్నారు. ఎలాంటి వివాదాల జోలికి పోవడం లేదు. రాష్ట్రంలో జరిగే రాజకీయ పరిణామాల పట్ల కూడా ఆయన వ్యాఖ్యానించడం లేదు. ఇటు టీడీపీకి అనుకూలంగా కానీ, అటు వైసీపీకి వ్యతిరేకంగా గాని ఎలాంటి ప్రకటనలు చేయకుండా సుజనా చౌదరి కొత్త పాలిటిక్స్ ను మొదలుపెట్టారంటున్నారు. బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర మంత్రివర్గంలో తనకు చోటు దక్కుతుందని భావించినప్పటికీ అది దక్కలేదు. కానీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని మాత్రం వదలకుండా పట్టుకుని తిరుగుతున్నారురాజకీయాల్లో వేగంగా, ఆవేశంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని సుజనా చౌదరికి తెలుసు. అందుకే సమయం కోసం వెయిట్ చేస్తున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తొలిసారి బీజేపీ గెలిచింది. టీడీపీ ఎప్పుడూ ఇక్కడ గెలవలేదు. టీడీపీ అస్సలు గెలవని చోట విజయం సాధించిన సుజనా చౌదరి ఈసారి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా? లేక విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారా? అన్న చర్చ కూడా జరుగుతుంది. కృష్ణా జిల్లాకు చెందిన సుజనా చౌదరికి టీడీపీలోని అన్ని నియోజకవర్గాల నేతలతో ఇప్పటికీ సత్సంబంధాలున్నాయి. పొత్తులో భాగంగా ఈసారి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని తీసుకుంటే తాను కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లవచ్చని సుజనా చౌదరి ఆలోచనలో ఉన్నారట. అందుకే సమయం కోసం సుజనా వెయిట్ చేస్తున్నారంటున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందన్నది చూడాలి.

## చింతకాయల విజయ్ కు బిగ్ టెస్ట్.. !

శ్రీకాకుళం, మే 20, ఒకవైపు రాజ్యసభ సీటు వరిస్తోంది. మరోవైపు వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆశలు కూడా రేకెత్తుతున్నాయి. ఈ క్రమంలో యువ నాయకుడు.. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్య న్నపాత్రుడు తనయుడు విజయ్ ఏ నిర్ణయం తీసుకోవాలని విషయంపై తర్జనభర్జనలు పడుతున్నట్టు తెలుగుదేశంలో టాక్ బలంగా వినిపిస్తోంది. గత కొన్నా ళ్లుగా ఆయనకు రాజ్యసభ స్థానం దక్కుతుందన్న ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి గత ఎన్నికల్లోనే అనకాపల్లి నుంచి పార్లమెంటుకు పోటీ చేయాలని అనుకున్నారు.. పొత్తులో కుదరకపోవడంతో నర్సీపట్నం నుంచి అసెంబ్లీకి అయినా పోటీ చేద్దాం అనుకున్నారు. రాజకీయ వాతావరణ నేపథ్యంలో అప్పట్లో సీఎం చంద్రబాబు చింతకాయల అయ్యన్నపాత్రుడు వైపే మొగ్గుచూపారు. దీంతో విజయ్‌కు అవకాశం రాలేదు. అయితే, పార్టీలో యాక్టివ్ గా ఉండడంతోపాటు యువ నాయకుడిగా ముఖ్యంగా లోకేష్ బృందంలో కూడా విజయ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయనను రాజ్యసభకు పంపిస్తారని పెద్ద ఎత్తున ప్రచారం అయితే జరిగింది. ప్రస్తుతం కూడా అదే ప్రచారం జరుగుతోంది. త్వరలోనే నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. రెండు స్థానాలను టిడిపి తన అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. దీంతో ఒకటి అయ్యన్నపాత్రుడు తనయుడికి ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. కానీ, మరోవైపు వచ్చే ఎన్నికల్లో విజయ్ నర్సీపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని కూడా అంటున్నారు. మరి ఈ రెండిట్లో ఏది తీసుకుంటారు.. వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉంటారా.. లేకపోతే రాజ్యసభకు వెళ్తారా అనేదానిపై పార్టీలో గట్టిగా చర్చ మొదలైంది. విజయ్ రాజ్యసభకు కాకుండా వచ్చే ఎన్నికలకు ప్రిపేర్ చేసే వ్యూహం ఉందని పార్టీ సీనియర్ వర్గాలు చెబుతున్నాయి. యువ నాయకుడు, ఉత్సాహవంతుడు రాజ్యసభకు వెళ్లడం కన్నా వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేయడం ద్వారా మేలు జరుగుతుందని మెజారిటీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయంపై పార్టీ అధినేత కూడా సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. మొత్తంగా ఈ వ్యవహారం ప్రస్తుతం టిడిపిలోనూ రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తిగా మారింది. అయితే ఇంత జరుగుతున్నా అయ్యన్నపాత్రుడు మాత్రం మౌనంగా ఉన్నారు. ఏం జరిగితే అదే జరుగుతుంది అన్నట్టుగా ఆయన చూస్తూ మౌనంగా పాటిస్తున్నారు. మరి వాస్తవానికి విజయ్ అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేయడమే మంచిది అన్న అభిప్రాయం స్థానికంగా వినిపిస్తుండడం గమనార్హం.

## జీడి నెల్లూరు టీటీడీ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సంచలన వాఖ్యలు

నెల్లూరు,కూటమి ప్రభుత్వంలో జిల్లా వ్యాప్తంగా ఇసుక,గ్రావెల్ అక్రమ రవాణా అవుతోందని జీడి నెల్లూరు టీటీడీ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అంగీకరించారు. చంద్రగిరి, నగరి నియోజక వర్గాల్లో అక్రమ రవాణా గురించి పట్టించుకోవడం లేదు. దళిత ఎమ్మెల్యే లు నియోజకవర్గాల్లో జరుగుతున్నది మాత్రమే చూపిస్తున్నారని అయన అన్నారు.

## మహిళా పీఎస్ పై పెట్రోల్ బాటిల్ తో దాడి.

విజయనగరం,విజయనగరం మహిళా పోలీస్ స్టేషన్ పై మంగళవారం రాత్రి షేక్ గౌస్ అనే వ్యక్తి పెట్రోల్ బాటిల్ తో దాడి చేశాడు. సాలూరు కు చెందిన గౌస్ విజయనగరం కు చెందిన మహిళను నాలుగేళ్ళ క్రితం వివాహమాడాడు. ఇద్దరు పిల్లలున్న గౌస్ కుటుంబం లో కలహాలు రావడంతో మహిళా స్టార్ సిబ్బంది గౌస్ భార్య ను స్టేషన్ కు పిలిచించారు. ఆ రాత్రే గౌస్ సరాసరి మహిళా పోలీస్ స్టేషన్ కు వచ్చి రావడంతోనే ఒక బాటిల్ తి పెట్రోల్ తీసుకుని ఆ పై మద్యం సేవించి స్టేషన్ పై దాడి చేశాడు. స్టేషన్ లో రిసెప్షన్ వద్ద, ఎస్ఐ రూమ్ గోడపై పెట్రోల్ పోసి నిప్పంటించబోతుండగా స్టేషన్ సిబ్బంది అడ్డుకున్నారు.

# ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారా..!?



ప్రతీ ఒక్కరికీ ఆరోగ్యానికి ఆహారం ఎంత అవసరమో.. నిద్ర అంతే ముఖ్యం. నిద్రపోవటం వల్ల శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. శారీరకంగానూ.. మానసికంగా నిద్ర చాలా అవసరం. కానీ నేటి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. ఎంత ప్రయత్నించినా సరిగ్గా నిద్ర పోలేకపోతున్నామంటూ వైద్యులను సంప్రదిస్తున్నారు. ప్రతీ రోజూ 6 గంటలకంటే తక్కువ నిద్రపోతే ఆరోగ్యం దెబ్బ తినే అవకాశం ఉంది. నిద్రలేమి కారణంగా హైపర్ టెన్షన్ మరింత పెరుగుతుంది. నిద్ర లేకపోతే ఏం జరుగుతుందీ.. మంచి నిద్ర ఎలా అలవాటు చేసుకోవాలో నిపుణులు సూచిస్తున్నారు.మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నిద్ర చాలా అవసరం. నిద్రపోవటం వల్ల శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. శారీరకంగానూ.. మానసికంగా నిద్ర చాలా అవసరం. ప్రతీ రోజూ 6 గంటలకంటే తక్కువ నిద్రపోతే ఆరోగ్యం దెబ్బ తినే అవకాశం ఉంది. నిద్రలేమి కారణంగా హైపర్ టెన్షన్ మరింత పెరుగుతుంది. తగినంత నిద్రపోకపోతే మీ మెదడు సరిగ్గా పనిచేయదు. నిద్ర లేకపోవడం వల్ల చర్మ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. దీని వలన చర్మంపై ముడతలు, నల్లటి వలయాలు కనిపిస్తాయి. దీని ఫలితంగా ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది ఆందోళన, చిరాకు, రక్తపోటు, ఆకలిని కూడా ప్రభావితం చేస్తుంది. కాలక్రమేణా టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. సాధారణంగా మనం నిద్రపోతున్నపుడు హార్ట్ రేట్, బ్లడ్ ప్రెషర్ 10 నుంచి 20 శాతం తగ్గుతాయి. తద్వారా గుండె, రక్త నాళాలు విశ్రాంతి పొంది, రికవర్ అవుతాయి.ఆరు గంటల నిద్ర తగ్గితే... తీవ్ర ప్రభావంరోజుకు 6 కంటే తక్కువ గంటలు నిద్రపోయే వారిలో హైపర్ టెన్షన్ 20 నుంచి 32 శాతం అధికంగా వచ్చే అవకాశం ఉందని పరిశోధనల్లో తేలింది. కార్టిసాల్, అడ్రినలిన్ వంటి హార్మోన్ల ఉత్పత్తి పెరగటం వల్ల హార్ట్ రేట్ పెరుగుతుంది. రక్త నాళాలు కుంచించుకుపోతాయి. అంతేకాదు.. తగినంత నిద్రపోలేకపోతే ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరుగుతుంది. ఇన్ఫ్లమేషన్ వచ్చే అవకాశం ఉంది. హైపర్ టెన్షన్ సమస్య ఉన్నవారిలో సగం మందికి అసలు తమకీ సమస్య ఉందనే తెలియదు. బీపీని కంట్రోల్‌లో ఉంచాలన్నా 7 నుంచి 9 గంటలు మంచి నిద్ర ఉండాల్సిందే. మగత నిద్ర వల్ల శరీరానికి ఎలాంటి లాభం ఉండదు. ప్రతీ రోజూ ఒకే సమయానికి నిద్రపోవాలి. ఒకే సమయానికి లేవాలి. నిద్రలేమి, గురక ఇతర సమస్యలపై తప్పకుండా దృష్టిపెట్టాలి. నిద్రపోయే ముందు సెల్ ఫోన్ అస్సలు వాడకూడదు. రోజుకు ఆరు గంటల కన్నా తక్కువ నిద్రపోవడం వల్ల గుండె సమస్యలు, స్ట్రోక్, ఊబకాయం, మధుమేహం, నిరాశ, ఒత్తిడి వంటి సమస్యలు వస్తాయి. దీంతో.. నిద్రకు దూరంగా కాకుండా జాగ్రత్తలు పడటం అవసరం.

# నిమ్మ తొక్కలు పడేస్తున్నారా- ఈ బెనిఫిట్స్ తెలిస్తే తొక్కలే కావాలంటారు?!

నిమ్మకాయ రసం తీసిన తర్వాత మిగిలిన తొక్కలను చాలా మంది నేరుగా డస్ట్‌బిన్‌లో వేసేస్తుంటారు. కానీ ఆ తొక్కలు నిజానికి చాలా విలువైనవి. వీటిని సరైన విధంగా ఉపయోగిస్తే ఇంటి శుభ్రత, వంటింటి సమస్యలు, దుర్వాసనలు తొలగించడంలో చాలా బాగా ఉపయోగపడతాయి. నిమ్మ తొక్కల్లో సిట్రిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండటం వల్ల అవి సహజమైన క్లీనింగ్ ఏజెంట్‌గా పని చేస్తాయి. రసాయనిక క్లీనర్లకు బదులుగా ఈ సహజపద్ధతులు ఆరోగ్యానికి మంచివి.నిమ్మ తొక్కలతో ఈ లాభాలుబీట్‌రూట్, స్ట్రాబెర్రీ, నేరేడు వంటి పండ్లు కట్ చేసినప్పుడు చేతులు రంగు మారిపోతాయి. ఆ మరకలు సాధారణ సబ్బుతో తొలగడం కష్టం. అయితే నిమ్మ తొక్కలతో చేతులను బాగా రుద్దుకుంటే మరకలు సులభంగా తొలగిపోతాయి. ఇది చర్మాన్ని మెత్తగా కూడా ఉంచుతుంది.కిచెన్ సింక్, షూస్ అన్నిటినీ శుభ్రం చేసే నిమ్మతొక్కలుఇంట్లో ఉండే స్టీల్ సింక్ త్వరగా జిడ్డుగా మారుతుంది. నిమ్మ తొక్కలు మరియు డిష్ వాష్ లిక్విడ్‌తో రుద్దితే జిడ్డు పోయి, దుర్వాసన కూడా తొలగిపోతుంది. సింక్ తళతళా మెరుస్తుంది. చెమట వల్ల షూస్‌లో దుర్వాసన వస్తుంది. ఎండబెట్టిన నిమ్మ తొక్కలను షూస్‌లో ఉంచితే దుర్వాసన తగ్గి, సువాసన వస్తుంది. ఇది సులభమైన మరియు సహజమైన పరిష్కారం.దుస్తుల మరకలు పోవాలంటే నిమ్మతొక్కల మంత్రంటవల్స్ లేదా దుస్తులపై పట్టుకుపోయిన మరకలు తొలగించడానికి నిమ్మ తొక్కలు, బేకింగ్ సోడా మంచి కాంబినేషన్. బకెట్‌లో నిమ్మ తొక్కలు, బేకింగ్ సోడా వేసి నీళు పోసి దుస్తులను నానబెట్టి ఉతికితే మరకలు పోతాయి. కూరగాయలు కట్ చేసే బోర్డు త్వరగా మురికి అవుతుంది. నిమ్మ తొక్కలను ఉప్పులో ముంచి బోర్డును రుద్దితే మురికి, దుర్వాసన తొలగి నీట్ గా ఉంటుంది.టైల్స్‌పై



సబ్బు మరకలు, ట్యాప్‌లపై జిడ్డు తొలగించడానికి నిమ్మ తొక్కలు, వెనిగర్ మిశ్రమం ఉపయోగించవచ్చు. రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు స్ప్రే చేసి క్లీన్ చేస్తే బాత్‌రూమ్ తాజాగా ఉంటుంది. గుప్పెడు నిమ్మ తొక్కలతో పాటు వైట్ వెనిగర్ తీసుకుని 2-3వారాలు నానబెట్టి, తర్వాత నీటితో కలిపి స్ప్రే బాటిల్‌లో నింపుకోవాలి. ఇంటిఅద్దాలు, టేబుల్, పొయ్యి చుట్టుపక్కల, తలుపులు శుభ్రం చేయడానికి ఈ మిశ్రమం చాలా బాగా పని చేస్తుంది.మైక్రోవేవ్‌లో నీళ్లు నింపిన బౌల్‌లో నిమ్మ తొక్కలు వేసి 5 నిమిషాలు హీట్ చేస్తే ఆవిరి లోపలంతా వ్యాపించి మురికి సులభంగా తొలగిపోతుంది. నిమ్మ తొక్కలు వ్యర్థం చేయకుండా ఇలా ఉపయోగించడం ద్వారా డబ్బు ఆదా అవుతుంది. రసాయనికాలు లేని సహజ శుభ్రత సాధించవచ్చు. ఇవి చిన్న చిన్న టిప్స్ కానీ రోజువారీ జీవితంలో చాలా ఉపయోగపడతాయి.

# చికెన్ విత్ ఆలూ ఫ్రై ఎప్పుడైనా ట్రై చేశారా..? తింటే అస్సలు వదిలిపెట్టరు..!



చికెన్ అనగానే చాలామందికి నోరూరుతుంది. చికెన్ ను పిల్లలు, పెద్దలు ఇష్టంగా తింటారు. చికెన్ తో రకరకాల వంటలు తయారు చేస్తారు. అయితే ఎలా చేసినా చికెన్ టేస్టీగానే ఉంటుంది. మరి చికెన్ తో ఆలూ ఫ్రై ఎప్పుడైనా ట్రై చేశారా..? టేస్టు అద్భుతంగా ఉంటుంది. ఈ కర్రీని తయారు చేసుకోవడం కూడా ఈజీనే.. మరి చికెన్- ఆలూ ఫ్రై కర్రీ తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఇంట్లోనే ఈజీగా ఎలా తయారు చేసుకోవాలి..? పూర్తి వివరాలు ఇక్కడ చూద్దాం..చికెన్ విత్ ఆలూ ఫ్రై తయారీకి కావాల్సిన పదార్థాలు చికెన్ 500 గ్రాములు, బంగాళాదుంపలు మూడు లేదా నాలుగు, ఉల్లిపాయలు రెండు మీడియం సైజు, అల్లం వెల్లుల్లి పేస్ట్ ఒక టేబుల్ స్పూన్, పచ్చిమిర్చి మూడు లేదా నాలుగు, నూనె మూడు లేదా నాలుగు టేబుల్ స్పూన్లు, పసుపు అర టేబుల్ స్పూన్, కారం ఒక టేబుల్ స్పూన్, ధనియాల పొడి ఒక టేబుల్ స్పూన్, గరం మసాలా అర టేబుల్ స్పూన్, ఉప్పు రుచికి సరిపడా, కరివేపాకు కొద్దిగా, కొత్తిమీర తగినంత తీసుకోవాలి.చికెన్ విత్ ఆలూ ఫ్రై కర్రీ తయారీ విధానం చూస్తే ముందుగా చికెన్ ను శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. అలాగే బంగాళాదుంపలు, ఉల్లిపాయలను ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక బాండీలో నూనె వేసి వేడిచేసుకోవాలి. అందులో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి వేయించుకోవాలి. అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేంత వరకూ వేయించాలి. ఇప్పుడు అందులో చికెన్ ముక్కలను వేసి మరో 5 నిమిషాలపాటు వేయించుకోవాలి.ఆ తర్వాత ఆ మిశ్రమంలో బంగాళాదుంప ముక్కలు, పసుపు, కారం, ధనియాల పొడి, ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు మూతపెట్టి తక్కువ మంటపై కర్రీని ఉడికించుకోవాలి. అవసరమైతే కొద్దిగా నీరు కూడా యాడ్ చేయవచ్చు. బంగాళాదుంపలు, చికెన్ ఉడికించుకున్న తర్వాత అందులోనే గరం మసాలా, కొత్తిమీర చల్లుకోవాలి. ఆ తర్వాత కర్రీ మొత్తం కలపాలి. అలా కాసేపు వేయించుకుని దింపుకోవాలి. అంతే సూపర్ టేస్టీ చికెన్ విత్ ఆలూ ఫ్రై రెడీ అయినట్టే..

# నెల్లూరు స్పెషల్ 'వంకాయ బజ్జీ కూర'.. ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్..!



నెల్లూర్ స్పెషల్ వంకాయ బజ్జీ కూరను ఎప్పుడైనా తిన్నారా..? టేస్ట్ చాలా అద్భుతంగా ఉంటుంది. ఈ కర్రీని ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు. తక్కువ పదార్థాలతో రుచికరంగా ఈ వంకాయ బజ్జీ కర్రీని చేసుకోవచ్చు. మరి సూపర్ టేస్టీ కర్రీని సంప్రదాయ పద్ధతిలో ఎలా తయారు చేయాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఇక్కడ చూద్దాం.. నెల్లూర్ స్పెషల్ వంకాయ బజ్జీ కూర తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే వంకాయలు 250 గ్రాములు, పచ్చిమిర్చి ఆరు నుంచి ఎనిమిది, టమాటోలు రెండు, ఉల్లిపాయలు ఒకటి, చింతపండు రుచికి తగినంత, ఉప్పు రుచికి తగినంత, కొత్తిమీర కొద్దిగా తీసుకోవాలి. అలాగే ఇప్పుడు వంకాయ బజ్జీ కూర తయారీ విధానం చూస్తే ముందుగా వంకాయ ముక్కలు, పచ్చిమిర్చి, టమాటో ముక్కలు అలాగే చింతపండులను సరిపడా నీటితో కలిపి ప్రెషర్ కుక్కర్ లో వేయాలి. అలా మూడు విజిల్స్ వచ్చేంత వరకూ ఉడికించుకోవాలి. ఇప్పుడు ఉడికిన కూరగాయలను కుక్కర్ నుంచి తీసి పప్పుగుత్తితో మెత్తగా మెదుపుకోవాలి. ఆ తర్వాత మెదిపిన కూరలో సరిపడా నూనె వేడి చేసి పోపు పెట్టుకోవాలి. ఇప్పుడు ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, ఇంగువ వేసి వేయించుకోవాలి. వేయించిన పోపును ఇప్పుడు మెదుపుతున్న కూరలో వేసి బాగా కలపాలి. చివరగా మరిగిన కూరలోకి తరిగిన పచ్చి ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర వేసి బాగా కలిపి, దించితే సరి సూపర్ టేస్టీ వంకాయ బజ్జీ కర్రీ రెడీ అయినట్టే.. ఇప్పుడు ఈజీగా ఈ కర్రీని సర్వ్ చేసుకోవడమే..

# ఖాళీ కడుపుతో గుక్కెడు ఈ వాటర్ తీసుకోండి చాలు- కడుపు సాఫ్

కడుపు నొప్పి లేదా ఉబ్బరం సమస్యలతో బాధపడుతున్నారా? సహజ పద్ధతిలో బరువు తగ్గాలని చూస్తున్నారా? వంటింట్లో ఉండే ఒక అద్భుత ఔషధం గురించి తెలుసుకోవాల్సిందే. అదే వాము వాటర్. ఇది ఆరోగ్య సమస్యలకు చక్కటి పరిష్కారం. యాంటీసెప్టిక్, యాంటీమైక్రోబయల్, యాంటీపరాసిటిక్ లక్షణాలు వాము నీళ్లలో పుష్కలం. ఇవి సాధారణ ఇన్ఫెక్షన్లను దూరం చేయడానికి సమర్థవంతంగా పనిచేస్తాయి. సాధారణ ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటే, రోజువారీ వాము నీళ్లు తీసుకోవడం వల్ల త్వరగా కోలుకోవచ్చు. మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు ఉన్నవారికి వాము నీళ్లు మంచి ఉపశమనాన్ని ఇస్తాయి. ఇవి గ్యాస్ సంబంధిత సమస్యలను తగ్గించి, అజీర్ణాన్ని మెరుగుపరుస్తాయి. జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరించడానికి, ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి కడుపు, ప్రేగు సమస్యలు ఉన్నవారు వీటిని తమ ఆహారంలో



భాగంగా చేసుకోవడం మంచిది. శ్వాసకోశ సమస్యలకు కూడా వాము ఎంతో సహాయపడుతుంది. ప్రాచీన కాలం నుండి, శ్వాసను మెరుగుపరచడానికి ఊపిరితిత్తులు, గొంతును శుభ్రంగా ఉంచడంలో వాము పేరుగాంచింది. ఆస్తమా రోగులకు ఇదొక వరం వంటిది. అధిక బరువు ఉన్నవారికి వాము వాటర్ బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఖాళీ కడుపుతో వాము నీళ్లు తాగడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది మెటబాలిజంను పెంచుతుంది, జీర్ణక్రియకు సహాయపడుతుంది, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి తోడ్పడుతుంది. అలాగే, యాంటీ ఇన్ఫ్లమేటరీ, అనస్థీటిక్ లక్షణాలు కలిగి ఉన్న వాము నీళ్లు క్రమం తప్పకుండా రుతుచక్రాన్ని ప్రేరేపించి, బాధాకరమైన కణితులు, కడుపు నొప్పిని తగ్గిస్తాయి. సాధారణ జలుబు, దగ్గును తగ్గించడంలో కూడా వాము నీళ్లు దోహదపడతాయి. ఇవి శ్లేష్మం సులభంగా బయటకు పోయేలా చేసి, ముక్కు దిబ్బడను తగ్గిస్తాయి. వాము నీళ్లలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీబాక్టీరియల్ గుణాలు ఉండడం వల్ల జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి ఇవి గొప్పవి. (చెడు కొలెస్ట్రాల్) స్థాయిలను తగ్గించడంలో సహాయపడే కొన్ని లక్షణాలను కూడా కలిగి ఉంటాయి, ఇది మొత్తం ఆరోగ్యానికి తోడ్పడుతుంది. కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు తమ వైద్యుడి సలహా మేరకు వాము నీళ్లను తమ ఆహారంలో చేర్చుకోవాలి. పంటి నొప్పి చికిత్సలో లవంగాలే కాకుండా వాము గింజలు కూడా ప్రభావవంతంగా ఉన్నాయని నిరూపించబడింది. ఇందులో ఉండే యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు నోటిలోని బాక్టీరియాను తగ్గించి, పంటి నొప్పులు లేదా చిన్న చిన్న నోటి అసౌకర్యాల నుండి తాత్కాలిక ఉపశమనాన్ని అందిస్తాయి. వాము నీళ్లు నేరుగా గుండె ఆరోగ్యానికి తోడ్పడకపోయినా, అవి గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. వామ్ వాటర్ ప్రభావాలు వ్యక్తి ఆరోగ్యంపై ఆధారపడి మారవచ్చు. కాబట్టి, వైద్యుడి సలహా తీసుకోవడం ఉత్తమం. అనేక కారణాల వల్ల వాము నీళ్లు ఒక వరం అయినప్పటికీ, ఇది ఏ ఆరోగ్య సమస్యకు సమగ్ర పరిష్కారం కాదు.

# కోడి కాళ్ల కూర ఇలా చేస్తే యమా టేస్ట్.. ఎన్ని బెనిఫిట్స్ ఉన్నాయో ??

చికెన్.. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. ఇందులో ఎన్నో రకాలు ఉన్నా కానీ.. కొత్తగా మళ్లీ పూటకో రకం పుట్టుకొస్తూనే ఉంటాయి. అంతే కాకుండా చికెన్ అనేది మంచి ప్రొటీన్ ఫుడ్‌గా గుర్తింపు పొందింది. శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్‌ను అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.అయితే చాలామంది కోడి కాళ్లను (అష్టతిఇఎవని ఈవవబి) చూసి అసహ్యించుకుంటారు. కానీ పోషకాహార నిపుణుల ప్రకారం, ఇవి శరీరానికి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందించే సూపర్ ఫుడ్‌లలో ఒకటి.ముఖ్యంగా కోడి కాళ్లలో ఉండే సహజ కొల్లాజెన్ కాల్షియం, మాగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు ఎముకలు, కీళ్లు, చర్మం, జుట్టు ఆరో?యానికి ఎంతో మేలు చేస్తాయి. వయసు పెరిగేకొద్దీ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. దీంతో చర్మం ముడతలు పడటం, కీళ్ల నొప్పులు, ఎముకల బలహీనత వంటి సమస్యలు రావడం సహజం. ఇలాంటి పరిస్థితుల్లో కోడి కాళ్లతో చేసిన సూప్ లేదా కూర తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు సహజంగా అందుతాయి...కోడి కాళ్లు - 1/2 కిలోఉల్లిపాయలు - 2 టమాటాలు - 2 అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 స్పూన్ కారం - 1 స్పూన్ ధనియాల పొడి - 1 స్పూన్ గరం మసాలా - అర స్పూన్ పసుపు - చిటికెడు నూనె - తగినంత కరివేపాకు, కొత్తిమీర - కొద్దిగా ఉప్పు - సరిపడా తయారీ విధానం..

ముందుగా కోడి కాళ్లను శుభ్రం చేసి కొద్దిగా పసుపు, ఉప్పుతో ఉడికించుకోవాలి.పాన్‌లో నూనె వేడి చేసి ఉల్లిపాయలు, కరివేపాకు వేసి గోల్డెన్ కలర్ వచ్చే వరకు వేయించాలి.తరువాత అల్లం వెల్లుల్లి పేస్ట్, టమాటాలు వేసి మసాలా బాగా మగ్గించాలి.ఇప్పుడు కారం, ధనియాల పొడి, గరం మసాలా వేసి కలిపి, ఉడికించిన కోడి కాళ్లు జోడించాలి.కొద్దిగా నీరు పోసి 15 నిమిషాలు మగ్గనివ్వాలి.చివరగా కొత్తిమీర చల్లి దింపేస్తే రుచికరమైన కోడి కాళ్ల కూర సిద్ధం.ఈ కూరను రాగి సంగటి, అన్నం, రోటీ, చపాతీలతో తింటే మరింత రుచిగా ఉంటుంది.

కోడి కాళ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..1. కీళ్ల నొప్పులకు ఉపశమనంకోడికాళ్లలో ఉండే సహజ కొల్లాజెన్ కీళ్ల మధ్య కార్టిలేజ్‌ను బలపరుస్తుంది. దీంతో మోకాళ్ల నొప్పులు, జాయింట్ సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది.

2. ఎముకలు బలపడతాయికాల్షియం, ఫాస్ఫరస్, మాగ్నీషియం ఎక్కువగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా మారతాయి. వృద్ధులకు ఇది ఎంతో మేలు చేస్తుంది.


# స్పోర్ట్స్ న్యూస్

## ప్లే ఆఫ్స్‌కు ముందు ఫిల్ సాల్ట్ రీఎంట్రీ!



ఐపీఎల్ 2026 కీలక దశకు చేరుకుంది. మరో నాలుగు రోజుల్లో లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగియనున్నాయి. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. కాగా నాలుగో స్థానం కోసం పోటీ నెలకొంది. ప్లే ఆఫ్స్ సమరం సమీపిస్తోన్న నేపథ్యంలో.. ఆర్సీబీకి ఓ గుడ్ న్యూస్ అందినట్లు తెలుస్తోంది. గాయం కారణంగా గత ఏడు మ్యాచ్‌లకు దూరమైన ఆర్సీబీ స్టార్ ఓపెనర్ ఫిల్ సాల్ట్.. ప్లే ఆఫ్స్‌కు ముందే జట్టుతో చేరనున్నట్లు సమాచారం. ఈ వారం చివర్లో సాల్ట్ భారత్‌కు తిరిగి రానున్నట్లు తెలుస్తోంది.ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ సాల్ట్ గాయపడిన సంగతి తెలిసిందే. అతడి వేలికి గాయం అవ్వడంతో ఏప్రిల్ 18న చికిత్స కోసం స్వదేశానికి వెళ్లిపోయాడు. ప్రస్తుతం అతడు కోలుకున్నట్లు సమాచారం. అయితే శుక్రవారం ఆర్సీబీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తన చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు సాల్ట్ అందుబాటులో ఉంటాడా? లేదా? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. సాల్ట్ గైర్హాజరీలో బెథెల్ ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. ఆడిన ఏడు మ్యాచుల్లోనూ అతడు ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయాడు. విరాట్ కోహ్లీతో కలిసి ఓపెనింగ్ చేసిన బెథెల్.. ఏడు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 96 పరుగులు చేశాడు.సాల్ట్ తిరిగి జట్టులో చేరితే.. బెథెల్‌పై వేటు పడే అవకాశాలు ఉన్నాయి. సాల్ట్ ఆడిన ఐదు మ్యాచుల్లో 194 పరుగులు చేసి అద్భుతమైన ఫామ్ కనబరుస్తున్నాడు. అయితే కేకేఆర్‌తో మ్యాచ్ సందర్భంగా ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ కూడా గాయపడిన సంగతి తెలిసిందే. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో జితేశ్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే పాటీదార్ ఎస్ఆర్‌హెచ్‌తో మ్యాచ్‌లో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. 13 మ్యాచ్‌ల్లో 18 పాయింట్లు సాధించిన బెంగళూరు జట్టు టాప్-2లో నిలిచే అవకాశాలు బలంగా ఉన్నాయి.

## వైభవ్ బ్యాట్‌లో ఏఐ చిప్.. ఆ హామీ ఇస్తే కామెంటరీ వదిలేస్తా: మహ్మద్ కైఫ్



ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆటతీరు క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. 15 ఏళ్ల వయసులోనే వరుసగా మెరుపు ఇన్నింగ్స్ ఆడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై కేవలం 38 బంతుల్లోనే 10 సిక్స్‌లు, 7 ఫోర్లతో ఏకంగా 93 పరుగులు చేసి.. రాజస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే వైభవ్ ఆడుతున్న భారీ షాట్లపై గతంలో ఆసక్తికర వ్యాఖ్యలు వినిపించాయి. అతడి బ్యాట్‌లో ఏఐ చిప్ ఉందంటూ పాక్ క్రికెట్ విశ్లేషకుడు నౌమన్ నియాజ్ సరదాగా వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చర్చ మరోసారి తెరపైకి వచ్చింది.'ఔట్ ఆర్ నాటౌట్' అనే ఓ కార్యక్రమంలో వ్యాఖ్యాత జతిన్ సప్రూ.. మాజీ క్రికెటర్లు ఆకాశ్ చోప్రా, మహ్మద్ కైఫ్‌లను 'వైభవ్ బ్యాట్‌లో ఏఐ చిప్ ఉందా?' అంటూ ప్రశ్నించాడు. దీనిపై కైఫ్ సీరియస్‌గా స్పందించాడు. 'అసలు బ్యాట్‌లో ఏఐ చిప్ ఉంటే ప్రయోజనం ఏంటి? అలాంటి చిప్ ఉంటే సెంచరీ బాదేయొచ్చనే హామీ ఎవరైనా ఇవ్వగలరా? ఆ హామీ ఎవరైనా ఇస్తే నేను కామెంటరీనే వదిలేస్తా. ఇంత బాగా ఆడుతున్నప్పుడు అది కేవలం ప్రతిభ వల్లే సాధ్యమవుతుంది. ఏడేళ్ల వయసు నుంచి వైభవ్ కష్టపడి తన ఆటను మెరుగుపరుచుకున్నాడు. దయచేసి ఆ కుర్రాడికి క్రెడిట్ ఇవ్వండి' అని కైఫ్ వెల్లడించాడు.ఈ ప్రశ్నకి మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా కూడా సమాధానం ఇచ్చాడు. 'ఐదేళ్ల తర్వాత ఏఐ మరింత ముందుకు వెళ్లిపోతుంది. వైభవ్ కూడా అలాంటి ఏఐ మోడల్ లాంటివాడే. 15 ఏళ్ల వయసులో సచిన్ టెండూల్కర్‌లో ఇలాంటి విధ్వంసకర ఆటను చూశాం. కానీ ఈ కుర్రాడు క్రికెట్ అరంగేట్రం చేసిన తీరు అద్భుతం. ఈ ప్రదర్శన ఇలాగే కొనసాగితే.. వైభవ్ భవిష్యత్తు ఎంత గొప్పగా ఉంటుందో ఊహకు కూడా అందడం లేదు. అందుకే నేను వైభవ్ సూర్యవంశీని 'ఏఐ' అని పిలుస్తాను' అని ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు.

## బంగ్లాదేశ్ చేతిలో పాకిస్థాన్ చిత్తు.. టెస్టు సిరీస్ క్లీన్‌స్వీప్

పాకిస్థాన్‌కు మరోసారి ఘోర పరాభవం ఎదురైంది. సిలెట్ వేదికగా జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ 78 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో పాకిస్థాన్‌పై జరిగిన టెస్టు సిరీస్‌ను బంగ్లాదేశ్ 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది. తొలి టెస్టు ఆది నుంచే పాక్‌పై బంగ్లా ఆధిపత్యం చూపిస్తూ వచ్చింది. తొలి టెస్టులో పాక్ 104 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.రెండో టెస్టులో 437 పరుగుల లక్ష్య ఛేదనలో 316/7 ఓవర్ నైట్ స్కోర్‌తో ఐదో రోజును ఆట ప్రారంభించిన పాకిస్థాన్.. వెనువెంటనే మిగిలిన 3 వికెట్లను కూడా కోల్పోయి 358 పరుగుల వద్ద ఆలౌటైంది. 75 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో బ్యాటింగ్‌కు దిగిన పాక్ స్టార్ బ్యాటర్ రిజ్వాన్(94) జట్టును గట్టెక్కించే ప్రయత్నం చేశాడు. కానీ బంగ్లా బౌలర్ తైజులు ఇస్లాం 6 వికెట్లు తీసి పాక్ పతనాన్ని శాసించాడు. రెండో టెస్టులో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా.. తొలి ఇన్నింగ్స్‌లో 278 పరుగులకు ఆలౌటైంది. లిటన్ దాస్(126) సెంచరీతో అదరగొట్టాడు. పాక్ బ్యాటర్లలో బాబర్ ఆజం(68) మినహా మిగతా ప్లేయర్లు ఎవరూ రాణించకపోవడంతో.. పాకిస్థాన్ 232 పరుగులు చేసింది. కీలక ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లా.. ఆరంభంలో కాస్త తడబడినప్పటికీ అనూహ్యంగా పుంజుకుంది. ముష్ఫికర్ రహీం(137) సూపర్ సెంచరీతో చెలరేగాడు. ఫలితంగా బంగ్లా 390 పరుగుల భారీ స్కోర్ చేసి.. మొత్తంగా 437 పరుగుల టార్గెట్‌ను పాక్‌కు నిర్దేశించింది. ఛేదనలో రిజ్వాన్(94), షాన్ మసూద్(71), సల్మాన్ అఘా(71) హాఫ్ సెంచరీలు చేసినప్పటికీ పాక్‌కు ఓటమి తప్పలేదు.పాకిస్థాన్‌పై విజయంతో డబ్ల్యూటీసీ పట్టికలో బంగ్లాదేశ్ ఐదో స్థానానికి ఎగబాకింది. ఈ క్రమంలో భారత్ ఆరో స్థానానికి పరిమితమైంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక టాప్ 4 జట్లుగా కొనసాగుతున్నాయి. ఈ ఓటమితో పాక్ మరింత పతనమై ఎనిమిదో స్థానానికి పడిపోయింది. కాగా ఈ గెలుపు బంగ్లాదేశ్‌కు పాక్‌పై వరుసగా నాలుగవది కావడం విశేషం. అంతకు ముందు రెండు టెస్టులను పాక్ గడ్డపైనే బంగ్లా గెలిచింది. ఈ ఏడాది మార్చిలో బంగ్లాదేశ్.. పాక్‌ను వన్డే సిరీస్‌లోనూ ఓడించింది.



## క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసి చరిత్ర సృష్టిస్తాడు.. వైభవ్ సూర్యవంశీపై కుంబ్లే ప్రశంసలు



న్యూఢిల్లీ: టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై.. మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే(ఒనితిశ్రీ ఐబీఎశ్రీవ) ప్రశంసలు కురిపించారు. విండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసే సత్తా వైభవ్‌కు ఉన్నట్లు చెప్పారు. సూర్యవంశీ తన బ్యాటింగ్ శైలితో ఆకట్టుకుంటున్నట్లు తెలిపారు. ఐపీఎల్‌లో ఓ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉన్నది. అయితే ఆ రికార్డును సూర్యవంశీ అధిగమిస్తాడని కుంబ్లే అభిప్రాయపడుతున్నారు. మంగళవారం లక్నోతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆరు సిక్సర్లు కొట్టాడు. దీంతో ఇప్పటి వరకు ఈ సీజన్‌లో సూర్యవంశీ 53 సిక్సర్లు బాదాడు. అయితే గతంలో క్రిస్ గేల్ ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధికంగా 59 సిక్సర్లు బాదాడు. ఇక ఆ సిక్సర్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం సూర్యవంశీకి ఉన్నట్లు కుంబ్లే పేర్కొన్నారు. ఆర్ఆర్ జట్టుకు లీగ్ దశలో మరో మ్యాచ్ ఆడనున్నది, ఒకవేళ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే, అప్పుడు గేల్ రికార్డును కచ్చితంగా సూర్యవంశీ బ్రేక్ చేస్తాడని కుంబ్లే అన్నారు.వైభవ్‌కు సిక్సర్లు కొట్టే సత్తా ఉందని, అతను కవర్ మీదుగా చాలా ఈజీగా సిక్సర్ కొడుతున్నాడని, దిగ్వేశ్ రాథీ బౌలింగ్‌లో పలుమార్లు ఆ షాట్ ఆడాడనని, ఆ ట్యాలెంట్‌ను పొగిడేందుకు తనకు మాటలు రావడం లేదని కుంబ్లే అన్నారు. చాలా స్పెషల్ ట్యాలెంట్ ఉందని చెప్పారు. అతని మైండ్‌సెట్ కూడా చాలా భిన్నంగా ఉందని, మాట్లాడిన ప్రతిసారీ చాలా పరిపక్వతతో మాట్లాడినట్లుగా ఉంటుందన్నారు. చిన్న వయసులోనే అతను పెద్ద స్టార్ అయిపోయాడని, కానీ చాలా ఒదిగా ఉంటున్నాడని, అంటే చాలా సుదీర్ఘమైన కెరీర్‌కు అతను సిద్ధమైనట్లు తెలుస్తోందని కుంబ్లే అభిప్రాయపడ్డారు.

## ఆ సంకేతానికి అర్థం లేదు..

### సూర్యవంశీ వెరైటీ సెలబ్రేషన్..



జైపూర్: 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీలక్నోతో జరిగిన మ్యాచ్‌లో దుమ్మురేపాడు. కేవలం 38 బంతుల్లో 93 రన్స్ చేశాడు. ఆ రాజస్థాన్ బ్యాటర్ ఇన్నింగ్స్‌లో పది సిక్సర్లు, ఏడు బౌండరీలు ఉన్నాయి. అయితే హాఫ్ సెంచరీ చేసిన తర్వాత వైభవ్ వెరైటీగా సెలబ్రేట్ చేసుకున్నాడు. రెండు చేతి వేళ్లను క్రాస్ చేస్తూ ఓ ఫోజ్ ఇచ్చారు. ఆ సెలబ్రేషన్‌లో వాస్తవానికి సూర్యవంశీ ఎటువంటి సంకేతాన్ని ఇస్తున్నాడో అర్థం కాలేదు. ఇక ఆ భారీ స్కోరు మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత మురళీ కార్తీక్‌తో ఆ సంకేతం గురించి మాట్లాడారు. ఆ సంకేతం వెనుక తాత్పర్యం ఏంటని మురళీ ప్రశ్నించారు. దానికి సూర్యవంశీ స్పందిస్తూ అదేం సంకేతమో తనకు తెలియదని, కానీ ప్రతి మ్యాచ్‌లోనూ కొత్తగా ఏదో ఒకరకంగా సెలబ్రేట్ చేసుకుంటానని, తన సెలబ్రేషన్‌లో ఎటువంటి అర్థం లేదని, గత మ్యాచ్‌లో కూడా భిన్నంగా తాను సెలబ్రేట్ చేసుకున్నట్లు సూర్యవంశీ చెప్పాడు. ఎప్పుడూ కొత్తగా ఏదో ఒకటి చేస్తూనే ఉంటానన్నాడు.ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే తప్పక గెలువాల్సిన పోరులో రాజస్థాన్ రాయల్స్ సత్తాచాటింది. వైభవ్ వీరబాదుడు బ్యాటింగ్‌తో చెలరేగడంతో సొంతగడ్డపై మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో లక్నోపై ఘన విజయం సాధించింది. లీగ్‌లో ఏడో విజయంతో పంజాబ్‌ను వెనక్కునెట్టి నాలుగో స్థానానికి చేరింది. తమ చివరి మ్యాచ్‌లో గెలిస్తే ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా రాయల్స్ నేరుగా ప్లేఆఫ్స్ చేరుకోనుంది. లక్నో ఇచ్చిన 221 పరుగుల లక్ష్యాన్ని రాయల్స్ 19.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి అందుకుంది. ధ్రువ్ జురెల్ (38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 53 నాటౌట్), స్టాండిన్ కెప్టెన్ యశస్వి జైస్వాల్ (43) కూడా రాణించారు. తొలుత మిచెల్ మార్ష్ (57 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 96), జోష్ ఇంగ్లిస్ (29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 60) మెరుపులతో లక్నో 20 ఓవర్లలో 220/5 స్కోరు చేసింది. వైభవ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

## అందుకే టెస్టు కెప్టెన్సీని వదిలేశా.. ఎట్టకేలకు మౌనం వీడిన కోహ్లీ

టీ20 లీగ్‌లకు విపరీతంగా ఆదరణ పెరుగుతున్న కాలంలో అభిమానులను టెస్టు క్రికెట్ వైపు ఆకర్షించి, వారిని ఆటకు అతుక్కుపోయేలా చేసిన ఘనత.. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీది. 2022 జనవరిలో అనూహ్యంగా టెస్టు కెప్టెన్సీని వదిలేస్తున్నట్లు ప్రకటించి అభిమానులకు షాకిచ్చాడు. దాదాపు ఏడేళ్ల పాటు భారత టెస్టు జట్టుకు విరాట్ నాయకత్వం వహించాడు. ఆడిన 68 మ్యాచుల్లో 40 విజయాలు అందించి అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకడిగా నిలిచాడు. ఉన్నట్టుండి సుదీర్ఘ ఫార్మాట్ క్రికెట్ కెప్టెన్సీ వదిలేయడం అప్పట్లో సంచలనంగా మారింది. అప్పుడు తాను అలా ఎందుకు చేయాల్సి వచ్చిందో తాజాగా విరాట్ వివరించాడు.'భారత క్రికెట్ జట్టు ఎప్పుడూ అగ్రస్థానంలోనే ఉండాలనే లక్ష్యంతో పని చేశాను. కానీ కెప్టెన్సీ నాపై ఎంతటి మానసిక భారాన్ని మోపిందో అప్పట్లో గ్రహించలేకపోయాను. బ్యాటింగ్ చేయడం, నాయకత్వ బాధ్యతలు నిర్వర్తించడం.. ఈ రెండూ నా వ్యక్తిగత జీవితంపై ఎంతో ప్రభావం చూపాయి. కెప్టెన్సీ వదిలే



సమయానికి నేను పూర్తిగా అలసిపోయాను. ఆ బాధ్యతలు నన్ను తీవ్ర ఒత్తిడికి గురి చేశాయి. నేను ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ నా బ్యాటింగ్ మీద ఎక్కువగా అంచనాలుండేవి. ఇది నాలో తీవ్రమైన ఒత్తిడికి కారణమైంది. అందుకే నేను కెప్టెన్సీ బాధ్యతల నుంచి నెమ్మదిగా బయటపడ్డా' అని కోహ్లీ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు.'కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత క్లిష్ట దశను ఎదుర్కొన్నా.




# నేడు ఎన్టీఆర్ బర్త్‌డే

## అర్ధరాత్రికి డ్రాగన్ గ్లింప్స్ విడుదల



యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం నుంచి ఎట్టకేలకు ఒక భారీ అప్‌డేట్ వచ్చేసింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టినరోజు మే 20 పురస్కరించుకుని, మేకర్స్ అభిమానుల కోసం ఒక అద్భుతమైన సర్ప్రైజ్ ప్లాన్ చేశారు. ఈ రోజు అర్ధరాత్రి సరిగ్గా 11:52 గంటలకి ఈ చిత్రం యొక్క ఫస్ట్ గ్లింప్స్ డిజిటల్ ఎ÷-లాట్‌ఫార్మ్స్‌తో పాటు, ఎంపిక చేసిన థియేటర్లలో భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో గట్టి టాక్ వినిపిస్తోంది. సెన్సార్ బోర్డ్ వెబ్‌సైట్‌లో కూడా 'గ్లింప్స్ ఆఫ్ డ్రాగన్' పేరుతో సర్టిఫికేట్ పొందినట్లు సమాచారం రావడంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ రాత్రి గ్లింప్స్ ద్వారా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. సాధారణంగా వచ్చే టీజర్లు లేదా గ్లింప్స్‌లు ఒకటి లేదా రెండు నిమిషాలు మాత్రమే ఉంటాయి. కానీ, ప్రశాంత్ నీల్ ఈసారి భిన్నంగా ఏకంగా 4 నిమిషాల 35 సెకన్ల రన్ టైమ్‌తో ఈ గ్లింప్స్‌ను కట్ చేసినట్లు తెలుస్తోంది. సినిమా యొక్క కథా నేపథ్యాన్ని, ఆ ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయడం కోసమే ఇంత సుదీర్ఘమైన విజువల్స్‌ను ప్లాన్ చేశారట. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ హై బ్జడెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాలకు ఊపిరి పోసిన రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ క్రేజీ పాన్-ఇండియా విజువల్ వండర్ జూన్ 11, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.



# కురుప్పు వసూళ్ల సునామీ

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, త్రిష జంటగా ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన మైథలాజికల్ యాక్షన్ డ్రామా 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. ఈ చిత్రం కేవలం 4 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సంచలనం సృష్టించింది. వారాంతంలోనే కాకుండా వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా థియేటర్లలో భారీ వసూళ్లను సాధించింది. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ట్రెండీగా, చాలా స్టాం÷-రగ్‌గా ఉన్నాయి. ఈ జోరు చూస్తుంటే సూర్య సినీ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'కరుప్పు' నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. పాత రికార్డులను తిరగరాస్తూ దూసుకుపోతున్న ఈ చిత్రం త్వరలోనే రూ.200 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.







# కమల్ హాసన్ పొదుపు మంత్రం

## ఎకానమీ సీట్లో హైదరాబాద్‌కు రాక

విశ్వనాయకుడు కమల్‌హాసన్ తీసుకున్న ఓ నిర్ణయంతో ఆయన ఎంత గొప్ప నటుడో, ఆయన వ్యక్తిత్వం ఎంత గొప్పదో చెబుతూ వైజయంతీ మూవీస్ సంస్థ ఓ ట్వీట్ చేసింది. ఇటీవల కాలంలో సినిమా షూటింగ్ బడ్జెట్ కన్నా నటీనటులకు కల్పించే సౌకర్యాలు ఖర్చే ఎక్కువ అవుతోంది. మేకర్స్ అనవసరపు ఆర్భాటాల తగ్గించుకోవాలంటూ కమల్ హాసన్ ఇటీవల ఓ ప్రకటన జారీ చేశారు. అంతేకాదు దానిని ఆచరణ రూపంలోనూ చూపించారు. ఈ నేపథ్యంలో ఆయన 'కల్కి' సీక్వెల్ షూటింగ్‌కు ఎకానమీ ఫ్లైట్‌లో హైదరాబాద్‌కు వచ్చారు. దీనిని ఉదహరిస్తూ వైజయంతి మూవీస్ సంస్థ ఆయనను అభినందించింది.'ప్రస్తుతం సినిమా పరిశ్రమ నిర్మాణపరంగా ఎంతో కష్టాలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో కమల్‌హాసన్ ప్రైవేట్ చార్టర్ విమానాలు, విలాసవంతమైన ప్రయాణాలను పక్కనపెట్టి, ఎకానమీ ఫ్లైట్‌లో నేరుగా షూటింగ్ సెట్‌కు వస్తున్నారు. ఆ నిర్ణయం ఆయన ఎంతటి దిగ్గజమో తెలియజేస్తోంది. చిత్ర పరిశ్రమలో అద్భుతాలు జరగడానికి ఇది మొదటి అడుగు అనుకోవచ్చు' అని ట్వీట్‌లో వైజయంతి మూవీస్ సంస్థ పేర్కొంది.



ప్రభాస్ హీరోగా నాగ అశ్విన్ దర్శకత్వం వహించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి కొనసాగింపుగా కల్కి పార్ట్ 2 రూపొందుతున్న సంగతి తెలిసిందే! ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఇందులో కమల్ సుప్రీం యాస్కిన్‌గా నటిస్తున్నారు. ఈ మధ్యన కమల్, అమితాబ్‌పై కీలక సన్నివేశాలను తెరకెక్కించారు. తాజా షెడ్యూల్ కోసం కమల్ హైదరాబాద్ వచ్చారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను వైజయంతీ సంస్థ ట్వీట్ చేసింది.

# బాలల చిత్రంగా సమ్మర్ హాలిడేస్

ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై 'సమ్మర్ హాలిడేస్' అనే బాలల చిత్రం రాబోతోంది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసే అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీ ఫేమ్ బేబి ఖుషి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఖుషి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఖుషి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కూతురి పాత్రలో నటించి అందరిని ఆకట్టుకుంది. ఇందులో ఆ చిన్నారి కీలక పాత్రతో మెప్పించనుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.







# కాక్‌టెయిల్-2 విభిన్నమైన మూవీ

## హీరోయిన్ రష్మిక మందన్నా

వైవిధ్యమైన పాత్రలో ప్రేక్షకుల్ని అలరిస్తూ మెప్పిస్తుంటుంది కథానాయిక రష్మిక. ప్రస్తుతం ఆమె 'కాక్‌టెయిల్ 2' సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. హిందీ హీరో షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. హోమి అడజానియా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను ఈ నెల 29న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ఈవెంట్‌ను నిర్వహించింది చిత్రబృందం. రష్మిక మాట్లాడుతూ.. 'కాక్‌టెయిల్ 2' చాలా భిన్నమైన చిత్రం. మీ ఊహకు కూడా అందదు. ముఖ్యంగా ఈ సినిమాలో కృతి అద్భుతంగా నటించింది. మాకు, షాహిద్‌కు మధ్య కెమిస్ట్రీ మరో స్థాయిలో ఉంటుంది. ఈ భిన్నమైన ప్రేమకథను అందరూ ఎంజాయ్ చేస్తారు. ఇప్పటి వరకూ మీరు చూసింది చాలా తక్కువ. ముందు ముందు మంచి సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. వాటిని చూడడం కోసం నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని చెప్పుకొచ్చింది. మడాక్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలోకి రాబోతుంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**